ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కొండా శింగరాయ స్వామి ఆరాధన ఉత్సవాలు

లోపలి పేజీలో


కడప | సంపుటి:01 | సంచిక:110 | శుక్రవారం | మార్చి 14, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana

# వర్మ నీ పయనమెటు..?

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

శ్రీవాత్సవాయి సత్యనారాయణ వర్మ తెలుగు ప్రజలకు పరిచయం అక్కర్లేని పేరు.సుదీర్ఘ రాజకీయాల్లో ఉన్నా గత సార్వత్రిక ఎన్నికల్లో శ్రీవాత్సవాయి సత్యనారాయణ వర్మ పేరు తెలుగు వాళ్లలో నోళ్లలో మొత్తం మారు మ్రోగిపోయింది.ఎవరా శ్రీవాత్సవాయి సత్యనారాయణ వర్మ అనుకుంటున్నారా అదే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆయన పూర్తి పేరు శ్రీవాత్సవాయి సత్యనారాయణ వర్మ అందరికి వర్మ అని అంటేనే బాగా గుర్తుకు వస్తుంది.అయితే ఈ పేరు రాబోవు కాలంలో మరింత సంచలనం అవుతుందా పూర్తిగా సైలెంట్ అవుతుందా అంటే సంచలనం కాబోతుందనేది తెలుస్తుంది. త్వరలోనే వర్మ పేరు మరొక్క సారి మారు మ్రోగనుందనేది అత్యంత కీలకమైన సమాచారం. ఎలా ...ఎందుకు ..ఏమిటీ...ఎప్పుడు అని అనుకుంటున్నారా అయితే వివరాల్లోకి వెళ్ళాల్సిందే...రెండు దశాబ్దాల కు పైబడి రాజకీయ ప్రస్థానంలో వర్మకు... అసలు విభజిత ఆంధ్రప్రదేశ్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికలు ఈ దేశ ఎల్లలు దాటి తెలుగు వారు ఎక్కడ ఏదేశంలో ఉన్న వారు కూడా నవ్యాంధ్రప్రదేశ్ కు వచ్చి ఓటువేసిన సందర్భం.ఎందుకంటే రాష్ట్ర విభజన తరువాత మారిన రాజకీయ పరిణామాలు ఒక నూతన సంస్కృతి ని చాప కింద నీరులా ప్రమాదంలో కి వెళ్ళిపో సాగాయి. ప్రధాన పార్టీల వింత వైఖరి వల్ల నవ్యాంధ్ర ప్రదేశ్ రాజకీయాలు నవీన పద్ధతిలో కి వెళ్ళిపోయాయి.కారణం వైసీపీ అధినేత దూకుడు ,ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన విధానంతో ఒక కులం తమ మనుగడ ప్రశ్నర్ధకం అవుతుందేమో అన్న ఒక రకమైన భయానక పరిస్థితి నెలకొనేలా చేసింది. దీనికి తోడు నాలుగు దశాబ్దాలకు పైబడి రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి గా ప్రతిపక్ష నేతగా ఉన్న నారాచంద్రబాబు నాయుడి అరెస్ట్ పరిణామాలు ఒక్కసారిగా ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలు ఒకింత అసహనం కలిగేలా చేసాయి. ఆ సంఘటనతో పవన్ కళ్యాణ్ బీజేపీ తో మైత్రి చేసి కూటమి గా ఏర్పడి ఎన్నికల బరిలోకి దిగాయి.ఈ కూటమి కలయిక తోనే ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వస్తుందని తెలిసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పిఠాపురం సీటు టీడీపీ దే అయిన వర్మ గెలుపు ఖాయమని తెలిసీన జనసేన అధినేత పవన్ కల్యాణ్ అక్కడ పోటీ కి దిగుతారని చెప్పగానే సరే అని జనసేనాని గెలుపు లో కీలకం అయ్యారు వర్మ.స్వ యాన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రచారం లో ఉన్నప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే వర్మ హోమ్ మంత్రి అవుతాడని బాహాటంగానే ప్రకటించారు.

మిగతా 2లో





- సైకిల్ ఎక్కినా గమ్యం లేక పోయే...
- అలసిపోతున్న హృదయానికి గ్లాసు కూడా ఉపయోగపడక పోయే..
- సైకిల్ తొక్కి గ్లాసు లేక ఉక్కిరిబిక్కిరి అవుతుంటే...
- ఉక్కపోతతో ఫ్యాన్ కు దగ్గర కు రాక తప్పదా...
- ఫ్యాన్ గాలి వర్మ వైపు వీచిందా లేదా...
- అంతర్మథనంలో క్యాడర్ ఉన్నారే...
- క్యాడర్ పోతే కొత్త కష్టాలు తప్పవు గా...
- క్యాడర్ కావాలంటే కత్తికి పదునుండాలి గా...
- కోరిన వరాలు తీర్చక పోతే క్యాడర్ ఖాళీ అవుతుందిగా...
- క్యాడర్ లేకపోతే కన్నెత్తికూడ చూడరు గా...
- నేటి సభతో పిఠాపురంలో పొగలు సెగలు పెరుగుతాయి గా...
- పుడా అభివృద్ధితో పవన్ కి పట్టు పెరుగుతుంది గా...
- వర్మ పలుకుబడికి పెద్దగా ప్రాధాన్యత ఉండదేమో...
- వర్మా ఓ సారి ఆలోచించుకో...



## ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలకు శ్రీకారం!

-ఇంటర్మీయట్ మ్యాథ్స్ ఎ-బి ఒకే సబ్జెక్ట్, బాటనీ-జువాలజీ ఒకే సబ్జెక్టు!
-ఫిబ్రవరి చివరి వారం నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు
-జూనియర్ కాలేజిల్లో ఎం.బైపిసి కోర్సుకు అనుమతి
-మంత్రి లోకేష్ అధ్యక్షతన ఇంటర్మీడియట్ బోర్డు సమావేశం

2



2

## నాగం గారూ.... ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది?

తెలంగాణ సీనియర్ నేత, మాజీ మంత్రి జనార్ధన్ రెడ్డికి సిఎం చంద్రబాబు ఆత్మీయ పలకరింపు

## 2019-24 మధ్య విద్యుత్ రంగానికి చీకటి రోజులు

-గత ప్రభుత్వం విధ్వంసం చేసిన విద్యుత్ రంగాన్ని 9 నెలల్లో గాడిన పెట్టాం
-ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధిస్తాం.
-ఇప్పటి వరకు రూ.5.19 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
-సోలార్ విద్యుత్ ఉత్పత్తితో ప్రతి ఒక్కరూ ఆదాయం పొందే విధానాన్ని తీసుకొస్తాం
-యూనిట్ విద్యుత్ కొనుగోలు ధర రూ.5.16 నుంచి రూ.4.80కి తగ్గించేందుకు ప్రయత్నం
-1998లో తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలో ఆ రంగాన్ని నిలబెట్టాయి
-ప్రతి నియోజకవర్గంలో 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటు...
పీఎం కుసుమ్ కింద 4 లక్షల పంపుసెట్ల
-రాబోయే నాలుగేళ్లలో విద్యుత్ ఛార్జీలు పెంచం
-డెమొక్రటైజ్ పవర్ జనరేషన్ తో విద్యుత్ ఉత్పత్తిని ప్రజలకు ఆదాయ వనరుగా మార్చుతాం
-శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



2

## ముందే చెప్పిన ప్రజాభూమి..

-తప్పులున్నాయని గొంతెత్తి మొత్తుకుంది...
-వీరి కొంపలకోసం ఎన్ని కొంపలు అక్రమంగా కట్టించారో నని...
-గంధం ప్రసాద్ బాగోతాలు కూడా వెలుగు లోకి...
-అంట కాగిన కార్పొరేటర్ లకు కూడా ..
-కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీ లో అక్రమ కట్టడాల విషయంలో ముగ్గురు అధికారులపై చర్యలు కు ఆదేశాలు...
-నిబంధనలకు విరుద్ధంగా అవినీతికి పాల్పడి అక్రమ కట్టడాలను అడ్డుకోలేదని ప్రభుత్వానికి అందిన ఫిర్యాదు
-ఫిర్యాదు ఆధారంగా మున్సిపల్ శాఖ రాజమహేంద్రవరం రీజినల్ డైరెక్టర్ తో విచారణ జరిపించిన ప్రభుత్వం
-ముగ్గురు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని నివేదిక
-నివేదిక ఆధారంగా తాడిగడప అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు,టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మురళీ గౌడ్,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ పద్మావతీ పై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్
-తదుపరి చర్యలు కోసం టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు సిఫార్సు చేసిన మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్
-మరికొందరిపై వేటుకు సిద్ధం...

సమగ్ర కథనం వచ్చే సంచికలో..

## శభాష్... శభాష్..సిటి ప్లానర్ గారు.. మీ చర్యలు అమోఘం...





-మీ లాంటి అధికారులే ఈ సమాజానికి కావాలల్సింది..
-కొంపలు ఎలా కూల్చుతారో మీకే తెలుసు...
-కట్టుకున్న కొంపను ఇంకెన్ని సార్లు కూలుస్తారో...
-కొంపకట్టేటప్పుడు వీరి కళ్ళకు కనపడ లేదా...
-నాడు కూల్చిన కన్నాలు ఎలా మాయ మయ్యాయి..
-నేడేందుకు మళ్లీ కన్నాలు వేశారు...
-కన్నానికి కన్నానికి మధ్య ఉన్న తేడాఏమిటో...
-ఈ కన్నాలు సున్నాలకు మధ్య సంచులు నింపలేదా...
-నింపిన సంచులు బైట పడ్డాయా...
-ఇదేనా ఉద్యోగ ధర్మం .ఇదేనా వృత్తి ధర్మం...
-ఎందుకింత నీచం... ఏమిటీ అరాచకం ..
-మీ పొట్టకోసం ఇంకెన్ని పొట్టలు కొడతారు...
-పురపాలక సంఘం మా ఏమిటే ఈ సంగతి...

(RMR)

"నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగి రాని యెవ్వరు యేమైపోనిమారదు లోకం మారదు కాలంగాలి వాటు గమనానికి కాలి బాట దేనికిగొర్రెదాటు మందకి మీ జ్ఞానబోధ దేనికియే చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠంయే క్షణాన మార్చుకుంది

మిగతా 2లో

ప్రజాభూమి

## ప్రకృతి వ్యవసాయ నవధాన్యాల సాగు కోసం గ్రామ సభ నిర్వహణ

ప్రజా భూమి పలాస:
వజ్రపు కొత్తూరు మండలంలో మండలంలో గల మండల మహిళా సమాఖ్య వద్ద గౌరవ డిపిఎం యు రేవతి MT సూర్యనారాయణ గారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం మండల స్థాయి కేపిపి సమన్వయ సమావేశం అను మీటింగ్ ఏర్పాటు చేసి డిపిఎంయు రేవతి మేడం పి ఎమ్ డి ఎస్ నవధాన్యాల సాగు కోసం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ కోసం వివరిస్తూ మాట్లాడారు mt సూర్య నారాయణ ప్రకృతి వ్యవసాయ విధానం కోసం ఉపయోగాలు కోసం మాట్లాడారు ఇందుకు హాజరు అయినవారు ఎం ఏ ఓ, కిరణ్ వాణి ఏపీఎం గోడబప్రసాద్ ,సీసీ,లు వి ఏ ఏ, వి వో ఏ మరియు ఎం ఎస్ లు, ఓబీ, వి వో ఓబీ లు ఐసీఆర్ పి జి సరస్వతి, ఎం పుష్పలత,ch సంగీ త హాజరయ్యారు.



# వర్మ, నీ పయనమెటు..?

మొదటిపేజీ తరువాయి
అనుకున్నట్లే కూటమి అధికారంలోకి వచ్చింది వర్మ చేసిన కర్మ మేమిటో ఒంటరిగా మిగిలిపోయాడు. ప్రభుత్వం వచ్చింది ఏదో ఒక పదవి ఇవ్వకుండా పోతారా అని వర్మ క్యాడర్ ఎన్నో కలలు కన్నారు. క్యాబినెట్ హోదా ఇవ్వాలని అనుకుంటున్నారని అనోట ఈ నోట పుకార్లు షికార్లు చేసాయి.అబ్బే ఇపుడే ప్రభుత్వం సెట్ అవుతుంది ఆరు నెలలు అయిన దాటితే వర్మ కు మంత్రి పదవి అన్నారు... కాదు కాదు..మార్చిలో జరిగే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీటు గ్యారెంటీ ఆ తరువాత మంత్రి పదవి కూడా అని వర్మ క్యాడర్ విపరీతంగా ట్రోల్స్ చేసుకున్నారు వారి వ్యక్తిగతంగా.అయితే వర్మ కానీ అటు అధిష్టానం కానీ ఏలాంటి ప్రకటన చేయలేదు.అనుకున్నట్టు గానే ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు దాటి ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చాయి అయిపోయాయి.

త్యాగం చేసిన వర్మ లాంటి వారి కాకుండా తొడగొట్టిన వారికే తగిన ప్రాధాన్యత ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది.సీనియర్లు చాలా మంది పార్టీ కోసం పని చేశాం అని అసంతృప్తి తో ఉన్నారు.కానీ వర్మ తన గెలుపును కూడా త్యాగం చేశారు. అదే ఇక్కడ సంచలనం గా మారుతోంది. పోనీలే ప్రభుత్వం మనదే అనుకుని నియోజకవర్గ పరిధిలో తనదే పెత్తనం అనుకుంటున్నారా అంటే ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ళ నుంచే టిడిపి వర్సెస్ జనసేన లా ఉండటం...ఒకా నొక దశలో నేను అనుకుంటేహోమ్ మంత్రి ని అయ్యి నేనెంటో చూపిస్తానని జనసేనాని పిఠాపురం జనసైనికుల విషయంలో ఉపముఖ్యమంత్రి హోదా లో అసహనం వ్యక్తం చేశారు. దీనితో ముఖ్యమంత్రి కూడా పీఠాపురం విషయంలో పూర్తిగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయనికే వదిలి వేసినట్లు ఆయా పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ నేపద్యంలో పీఠాపురం అభివృద్ధి కోసం పుడా ను ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారి ణి కూడా కేటాయింపు చేసారు. అధియును కాకుండా వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా జనసేన తీర్థం పుచ్చు కున్నారు.

ఇక టిడిపి ఆ నియోజకవర్గ పరిధిలో కనుమరుగు కాక తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో వర్మ రాజకీయ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నర్థకం అయింది. సైకిల్ ఎక్కి తొక్కి తొక్కి అలసి పోయి గమ్యం చేరుకొనే లోపు పరిస్థితి తలకిందు లైతే..అలసి పోయి కొంచెం దాహం తీర్చుకొనేందుకు గ్లాసు ఉందిలే అనుకుంటే దొరబాబు గ్లాసు పై చేయి వేసి నేనున్నానని అన్నాడు. ఇక సైకిల్ పై ప్రయాణం చేసి ఉక్కిరిబిక్కిరి అయ్యి గ్లాసు కూడా కరువై బరువుగా ఉండే కంటే ఫ్యాను కు దగ్గరి అయితే ఉక్కపోత తగ్గి ఉపసమనం రాక పోదా అని వర్మ క్యాడర్ ఆలోచన చేసి వర్మ మన కర్మ కిక ఇంతే అని భావిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

వర్మ కూడా ఇంత ఉక్కిరిబిక్కిరి పడి ఉక్కపోత లో ఉండేకంటే ఫ్యాన్ దగ్గరి కి పోతే కాస్త గాలి పీల్చుకునే అవకాశం ఉంటుందా ...ఫ్యాన్ గాలి ఎక్కువ అయ్యి చలి బుట్టి మళ్ళీ వెనక్కి వస్తే బాగుండదని ఉక్కపోతా... చలి నా ...ఏది మంచిదో నిర్ణయించుకునే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.ఫ్యాన్ కు దగ్గర అయితే మాత్రం శ్రీవాత్సవాయి సత్యనారాయణ వర్మ పేరు మాత్రం ప్రపంచం మొత్తం మరొకసారి గుర్తు చేసుకుంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. చూడాలి మరి వర్మ కర్మ ఏ రకంగా ఉంటుందో

# శభాష్... శభాష్..సిటి ప్లానర్ గారు..మీ చర్యలు అమోఘం...

మొదటిపేజీ తరువాయి
జిత్తుల మార్గంరామబాణమార్పిందా రావణ కాష్ఠంకృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రంనిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలంపాత రాతి గుహలు పాల రాతి గృహాలయినాఅడవి నీతి మారిందా ఎన్ని యుగాలయినావేట అదే వేటు అదే నాటి కధే అంతానట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతాబలవంతులె బ్రతకాలని సూక్తి మరవకుం డాశతాబ్ధాలు చదవలేదా ఈ అరణ్యకాండనిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోనిమారదు లోకం మారదు కాలం"అని సిరివెన్నెల సీతారమశాస్త్రీ మూడు దశాబ్దాల క్రితమే గాయం సినిమా ద్వారా సమాజ తీరు పై తన రచన ద్వారా తెలియపరిచారు.అయిన ఈ సమాజం మారిందా అంటే ఆ సినిమా చూసినంత సేపుమాత్రమే వినోదం పంచింది.ఆ తరువాత యదారాజ తదా ప్రజా.అట్లాగే బెజవాడ పురపాలక సంఘం తీరుకూడ ఉందని చెప్పాల్సిన పరిస్థితి దాపురించడం అక్కడి ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం. ఎందుకయ్యా...ఏమి జరిగింది...ఎందుకంత ఆవేశం అంటాడు ఆ సూత్ర, పాత్ర దారి పట్టణ ప్రణాళిక విభాగం అధికారి.రాజు మంచి వాడయితే సేవకులలో లోపం ఉన్నా రాజ్యం బాగుంటుందనేది రాజనీతి లో ఒక భాగం.ఇక్కడ రాజు సేవకులు ఇద్దరూ కూడా ఇళ్లను కూల్చి వారు ఎన్నో ఇళ్ళు కట్టుకునే విదంగా తయారు అయ్యారన్న ఆరోపణలకు అద్దం పడుతోంది వీరి తీరు. బెజవాడ కార్పొరేషన్ పరిధిలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 53వ డివిజన్ చాపల మార్కెట్ శివాలయం వీధిలో భారీ అక్రమ నిర్మాణం చేపట్టారు. అర్ధరాత్రి గుర్తు చప్పుడు కాకుండా అక్రమ నిర్మాణం చేపట్టారు. గతంలో ఓ ప్రముఖ దినపత్రికలో అక్రమ నిర్మాణం పై వార్తలు వచ్చినప్పటికీ, అక్రమ నిర్మాణాన్ని గుర్తించి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా నిర్మాణాన్ని కూల్చివేశారు తదనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులకు మామూలు ముట్టగానే అక్రమ నిర్మాణం సక్రమ అయిపోయింది. ఆ లోగుట్టు పెరుమాళ్ళ కేరుక. ఎందుకు సిటీ ప్లానర్ కి భారీగా ముడుపులుండాయని ప్రచారం జరిగింది. ఇది జరిగి కొని రోజులు గడిచిన తరువాత ఆ లోగుట్టు బైట పడితే ప్రజాభూమి వాస్తవ విషయాలపై అధికారుల అవినీతి పై సమగ్ర కథనం ఇవ్వగానే గురువారం ఆ ఆక్రమణ నిర్మాణం పై అబ్బో చర్యలు చేపట్టారు.ప్రజల రక్తాన్ని చెమటగా మార్చి పన్నులు చెల్లిస్తే ఆపన్నులను జీతాల రూపంలో తీసుకుంటున్న ఈ నిజాయితీ గల అధికారులు ఆ అక్రమ నిర్మాణానికి దగ్గరికి వెళ్లి కన్నాలు వేశారు.ఆహా వేసిన ఆ కన్నాలు చూస్తే కార్పొరేషన్ కు ఇంతకాలం ఇలాంటి అధికారులు లేక పోవడంతోనే అమరావతి నిర్మాణం ఆగి పోయిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే కార్పొరేషన్ ఆదాయం కోసమే తమ ఆదాయాన్ని కూడా పక్కన పెట్టిన ఈ అధికారులు ఓకే కొంపను ఎన్ని సార్లు కూల్చడానికి వెనుకాడని వీరు వేసిన కన్నాలు చూస్తే నిజంగా నే నిగ్గదీసి అడగాలి ఈ సిగ్గులేని సమాజాన్ని... సబ్బుతో కడగాలి ఈ పట్టణ ప్రణాళిక సంఘాన్ని అనే నినాదాలు పుట్టుక వస్తాయేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాక పోతే వీరి నిర్వహకం చూస్తే నవ్విపోదురు గాక నాకేల సిగ్గు అన్న చందంగా మారింది. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజాశ్రేయస్సు లో భాగమై భవిష్యత్ కార్యాచరణ కు చక్కటి ప్రణాళికలు వేయాల్సిన ఈ అధికారులు తమ వ్యక్తిగత భవిష్యత్ కోసం బాటలు వేసుకుని బడుగు బలహీన వర్గాల ప్రజలను బలహీనం చేస్తూ బడబాబుల అడుగులకు మడుగులు వత్తుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తూ వీరు మాత్రం ఏసీ గధుల్లో సేద తీరుతూ ఉన్నారు. ఇప్పటికే సిటీ ప్లానర్ పై ఎన్నో ఆరోపణలు వచ్చిన వస్తున్న గత ప్రభుత్వం తో అంటకాగి నేడు కూడా గత ప్రభుత్వం కు అనుకూలంగా వైసీపీ కార్పొరేటర్ లకు తొత్తులుగా ఉన్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నా కూటమి ప్రభుత్వం కళ్ళప్పగించి చూస్తోంది. ఇలా అయితే రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి కి కష్ట కాలం తప్పదనే సంకేతాలు వినిపిస్తున్నాయి.

# ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలకు శ్రీకారం!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అమరావతి అసెంబ్లీలోని పేషిలో మంత్రి లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఇంటర్మీడియట్ లో విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కాలేజిలవైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజిల విద్యార్థులను తయారుచేసేందుకు 2025-26 విద్యాసంవత్సరం నుంచి క్యాలెండర్ లో మార్పులు చేపట్టారు. ఈ విద్యా సంవత్సరం నుంచి జూన్ 1వతేదీకి బదులుగా ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ కళాశాలలు ప్రారంభమవుతాయి.జూన్ 1 వ తేదీకి బదులుగా ఏప్రిల్ 7 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలను మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు. ట్యాబులేషన్ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు.

డిజిలాకర్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సజావుగా ఆన్‌లైన్ యాక్సెస్ ఉండేలా 1973 నుండి 2003 వరకు ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల డేటాను డిజిటలైజ్ చేస్తారు.విద్యార్థులకు సబ్జెక్టుల ఎంపికలో సౌలభ్యాన్ని పెంచి, బహుళవిభాగ అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ విద్యాసంవత్సరం నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్ సబ్జెక్టులను 2వ సబ్జెక్టుగా ప్రవేశపెట్టనున్నారు. లాంగ్వేజెస్, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాల్లోని 24 ఆప్షన్స్ లో ఒక సబ్జెక్టును 2వ సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవచ్చు. జూనియర్ కళాశాలల్లో ఎంబైపిసి ప్రవేశపెట్టాలనే ప్రజల డిమాండ్ కు అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్, బయాలజీ సబ్జెక్టులు అంతర్భాగాలుగా 6 సబ్జెక్టులతో ఎం.బైపిసి కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14 సబ్జెక్టులకు (సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్ సహా) సవరించిన సిలబస్తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలులోకి వస్తాయి.

ఇంటర్మీడియట్ లో ఇప్పటివరకు రెండు సబ్జెక్టులుగా పరిగణిస్తున్న మ్యాథ్స్ ఎ, బిలను ఇకపై ఒకే సబ్జెక్టుగా విలీనం చేశారు. అలాగే బైపిసి విద్యార్థులకు బాటనీ, జువాలజీలు కలిపి ఒకే సబ్జెక్టు ఉండేలా విలీనం చేశారు. ఈ విలీనం వల్ల ఆయా సబ్జెక్టులకు సమాన వెయిటేజీ లభిస్తుంది. ఈఎపిసెట్, జెఇఇ, నీట్ వంటి పరీక్షలకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను సన్నద్ధం చేయడానికి సమగ్ర పోటీ పరీక్షల కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు తయారు చేస్తుంది. ఈ మెటీరియల్ బోర్డు పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మెటీరియల్ ను ఉచితంగా అందజేస్తారు. కాంపిటీటివ్ బేస్డ్ ఎసెస్ మెంట్ కోసం ఇంటర్మీడిటయట్, సైన్స్, హ్యూమనిటీస్ విభాగాలప్రశ్నల్లో 10% తప్పనిసరిగా బహుళ-ఎంపిక ప్రశ్నలు (MCQలు), ఖాళీలను పూరించే రూపంలో ఒక మార్కు ప్రశ్నలు ఉండేలా కొశ్చన్ పేపర్ రూపొందించాలని నిర్ణయించారు. NSQF స్థాయి ప్రకారం సిలబస్ సవరణ, వృత్తి విద్యార్థుల కోసం డ్యుయల్ సర్టిఫికేషన్ ను ప్రవేశపెట్టనున్నారు.

నైపుణ్య పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి వీలుగా ప్రమాణాలను నిర్ణయించారు. సమగ్ర నిబంధనలను అభివృద్ధి చేయడం, NSQF స్థాయి ప్రకారం వృత్తిపరమైన సిలబస్‌ను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వ జాతీయ మండలితో సహకరించేలా ప్రణాళిక రూపొందించారు. వృత్తిపరమైన కోర్సుల పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పరిశ్రమలకు అవసరాలకు తగ్గట్టుగా సవరించడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ భరత్ గుప్త, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికాశుక్లా, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్పెషల్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాస్ రావు, ఎంప్లాయ్ మెంట్ అండ్ ట్రైనింగ్ డైరక్టర్ జి.గణేష్ కుమార్, ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి, సెకండరీ ఎడ్యుకేషన్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఓపెన్ స్కూల్స్ సెక్రటరీ నరసింహరావు, ఆంధ్రా వర్సిటీ వైస్ చాన్స్ లర్ జివి రాజశేఖర్, పద్మావతి వర్సిటీ విసి వి.ఉమ, ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విసి శారద రాజ్యలక్ష్మిదేవి, ఎన్ టిఆర్ హెల్త్ యూనివర్సిటీ విసి డివిస్ విఎల్ నరసింహం, విశాఖపట్నం విఎస్ కె డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ ఐ. విజయబాబు, మొవ్వ క్షేత్రయ్య గవర్నమెంట్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ప్రసాద్ శాస్త్రి, కర్నూలు ఎపి రెసిడెన్షియల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ జయం శ్రీనివాస గుప్త, క్రోసూరు ఎపిఎంఎస్ ప్రిన్సిపాల్ శ్రీమతి మేరీ సుశాన్, నాదండ్ల కెజిబివి ప్రిన్సిపాల్ మాధవీ లత, నారాయణ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ఆనంద్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగం గారూ.... ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది?

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఎపి సిఎం చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో కలిశారు. చాలాకాలం తరువాత తనను కలిసిన నాగంను సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. నాగం గారూ...ఎలా ఉన్నారు....ఆరోగ్యం ఎలా ఉంది...చాలా రోజులు అయ్యింది కలిసి అంటూ పలకరించారు. పిల్లలు ఏం చేస్తున్నారు అని ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న చంద్రబాబు.. . ఆరో గ్యం కాపాడుకోవాలని ఆయనకు సూచించారు. ఓబులా పురం మైనింగ్ అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం జనార్ధన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనాటి కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై చంద్ర బాబు హర్షం వ్యక్తం చేశారు. భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు పాత ఘటనలను గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు చేసిన ప్రజా పోరాటాలను గురించి చర్చించుకున్నారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని....పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయేవాళ్లని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎంతో ఎమోషన్‌గా ఉండే వారంటూ నాటి ఘటనలను ప్రస్తావించారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్ర బాబును చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం ఈ వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుం డాలి...తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతమని సీఎం అభిప్రాయపడ్డారు

# 2019-24 మధ్య విద్యుత్ రంగానికి చీకటి రోజులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
'2019-24 మధ్య విద్యుత్ రంగానికి చీకటి రోజులు వచ్చాయి. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన విద్యుత్ రంగాన్ని 9 నెలల్లోనే గాడిన పెట్టాం. గత పాలకుల విధ్వంసం వల్ల ఆ రంగంలో వ్యవస్థలో అంతుబట్టని సమస్యలు ఉన్నాయి. 30 ఏళ్లుగా నా మనసుకు దగ్గరగా ఉండే విభాగం ఇంధనరంగం. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చిన ఘనత టీడీపీదే. క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకటించాక రూ.5.19 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా రాష్ట్రం లోని 3.66 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. రాబోయే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పాం...ఆ మాటకు కట్టుబడి ఉన్నాం. యూనిట్ విద్యుత్ కొనుగోలు ధర రూ.5.16 నుంచి రూ.4.80కి తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శాసనసభలో విద్యుత్ రంగంపై సీఎం ప్రసంగించారు. రైతుల ఇబ్బందులు ప్రత్యక్షంగా చూసి పగటిపూటే 9 గంటల విద్యుత్ ఇచ్చాంఏ పని జరగాలన్నా విద్యుత్ అవసరం. నిజ జీవితంలో విద్యుత్ వినియోగం చాలా కీలకం. తలసరి విద్యుత్ వినియోగాన్ని బట్టి అభివృద్ధిని అంచనా వేస్తాం. ఇంధన రంగంలో అనేక మార్పులు వచ్చాయి. 30 ఏళ్లకు ముందు ఉన్న వ్యవస్థను చూశాను...ఇప్పుడున్న వ్యవస్థను చూస్తున్నాను. 2004కు ముందు మేం అసెంబ్లీలో ఉంటే ప్రతిపక్షాలు వెళ్లి విద్యుత్ సౌధ వద్ద ఆందోళనలు చేసేవి. నేను అసెంబ్లీ నుంచి బటయకు వెళ్లి పొలాలు చూసి వచ్చి మళ్లీ సభ్యులకు సమాధానం చెప్పేవాన్ని. గతంలో గ్రామాల్లో కరెంట్ ఎప్పుడో వస్తుందో తెలీదు. ఇక రైతులు అయితే కరెంట్ రాగానే రైతులంతా ఒకేసారి మోటార్లు వేసేవారు. లో ఓల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోయేవి. నేను 2012లో పాదయాత్ర చేశాను. కొన్నిచోట్ల రైతులు చలిమంట వేసుకుని కరెంట్ కోసం కూర్చునేవారు. ఏంటి ఇక్కడ కూర్చున్నారని అడిగితే కరెంట్ కోసం చూస్తున్నామని చెప్పారు. చాలా మంది రైతులు పాముకాటుకు గురయ్యేవారు. ఇవన్నీ చూశాక 2014లో అధికారంలోకి వచ్చాక 9 గంటల విద్యుత్ పగటిపూటే ఇచ్చాం. వ్యస్పాట్ బిల్లింగ్ విధానాన్ని తెచ్చాంవసాయానికి ఎంతోకొంత రైతుల నుంచి వసూలు చేసేవారు. మేం వచ్చాక స్లాబ్ రేట్ తెచ్చి రైతులను ఆదుకున్నాం. దీంతో మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ విధానాన్ని తీసుకొచ్చాం. ప్రపంచమంతా అధ్యయం చేశాను. విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చింది టీడీపీనే. అప్పుడు నన్ను ప్రతిపక్షాలు ప్రపంచ బ్యాంకు జీతగాడు అన్నారు. అయినా ప్రజలకోసం, రాష్ట్రంకోసం ఆ మాట పడ్డాను. 1995లో 10 నుంచి 15 గంటలదాకా విద్యుత్ కోతలు ఉండేవి. 1998లో సంస్కరణలు దేశంలోనే మొట్టమొదటి సారి తెచ్చాం. ఎనర్జీ ఆడిటింగ్ విధానం తీసుకొచ్చాం. డిస్ట్రిబ్యూషన్, జనరేషన్, ట్రాన్స్ మిషన్ కమిటీలుగా విభజించాం. కరెంట్ కొరతలను 2004 నాటికి అధిగ మించాం. కరెంట్ కొరతలేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశాం. ఆ ఫలితాలు చూసి సంతోషించా. కానీ అవి ప్రజలకు అర్థంకాకపోవడం 2004లో ఓడిపోవడానికి కారణం అయింది. రాష్ట్రానికి లాభాలు వచ్చాయి... నాకు కష్టాలు వచ్చాయి. 1998 సంస్కరణలను నిర్వీర్యం చేశారునేను సీఎంగా ఉన్న సమయంలో బొగ్గు నిల్వలు పెద్ద సమస్య ఉండేది కాదు. నాణ్యత లేకుండా చేయడం, లేదంటే అసలు బొగ్గే లేకుండా చేయడంతో థర్మల్ పవర్ స్టేషన్ల సామర్థ్యం మేరకు పని చేయలేదు. 1998 నాటి సంస్కరణలు నిర్వీర్యం చేశారు. 2012-13 మధ్య జాతీయ స్థాయిలో విద్యుత్ లోటు 8.7 శాతం ఉంటే మన రాష్ట్రంలో 17.6 శాతం ఉండేది. విద్యుత్ రంగానికి బడ్జెట్ కేటాయింపులు కూడా 7.8 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు.1995 నుంచి 2004 మధ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 90 శాతానికి పెంచితే తర్వాత 56 శాతానికి తగ్గించారు. 2004లో యూనిట్ విద్యుత్ ధర రూ.2.55 ఉంటే అది 2014 నాటికి రూ.5.25కు పెంచారు. దీంతో వినియోగదారులపై మోయలేని భారం పడింది. విద్యుత్ కోతల్లేని పరిస్థితి నుంచి గంటలకొద్దీ కోతలు విధించే పరిస్థితికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పదేళ్ల పాలనలో రైతులపై రూ.28,535 కోట్లు భారం వేశారు. ఒక వ్యక్తి అహం వల్ల రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది2014లో అధికారంలోకి వచ్చాక మళ్లీ విద్యుత్ అంశంపై స్టడీ చేశాం. 22.5 మిలియన్ల కొరత ఉంటే సవాల్‌గా తీసుకుని 2018 జనవరి నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దాం. జాతీయ తలసరి వినియోగం 17 శాతం ఉంటే మనం 23 శాతానికి పెంచాం. సోలార్, విండ్ ద్వారా 7,700 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశాం. ఏ రాష్ట్రం కూడా ఈ విధంగా చేయలేదు. ఐదేళ్లు కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ అందించాం. 2019-24లో మధ్య మళ్లీ చీకటి రోజులు వచ్చాయి. అసమర్థ పాలన వల్ల ఇష్టానుసారంగా చేశారనడానికి ఇదొక కేస్ స్టడీ. విద్యుత్ రంగాన్ని మళ్లీ చీకట్లోకి నెట్టారు. ఏ రాష్ట్రంలోనైనా పీపీఏల ఆధారంగా పెట్టుబడులు పెడతారు. దావోస్‌లో కూడా పీపీఏల రద్దుపై చర్చలు జరిగాయి. వితండ వాదంతో కావాలని అవినీతి ఆరోపణలు చేసి సోలార్ విద్యుత్ వాడలేదు. హైకోర్టు మొట్టికాయలు వేయడంతో రూ.9 వేల కోట్లు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. ఆనాడు కరెంట్ వాడుకుని ఉంటే మనకు సమస్యలు వచ్చేవి కాదు. ఒక అహంకారం వల్ల రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. గత ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారుకృష్ణపట్నం స్టేజ్ 2, వీటీపీఎస్ స్టేజ్ 5 ఆలస్యమయ్యాయి. దీనివల్ల అదనపు అవుతోంది. పోలవరం హైడ్రో పవర్ కూడా ఆలస్యం వల్ల రూ.1044 భారం పడుతుంది. అవకతవక నిర్ణయాలు, అసమర్థత వల్ల రూ.62,826 కోట్లు ఉన్న అప్పులు రూ.1,12,422 కోట్లకు పెరిగింది. విపరీతంగా టారిఫ్‌లు పెంచి 9 సార్లు విద్యుత్ ఫెంచారు. రూ.32 వేల కోట్లు పేదలపై భారం వేశారు. 50 యూనిట్లు ఉపయోగించేవారిపై రూ.101 నుంచి రూ.199కి అనగా 98 శాతం, 100 యూనిట్లు వాడేవారికి రూ.244 నుంచి రూ.453కి అనగా 86 శాతం, 200 యూనిట్లు వాడేవారికి రూ.632 నుంచి రూ.1,123కి అనగా 78 శాతం, 300 యూనిట్లు వాడే వారికి రూ.1,573 నుంచి రూ.2,037కి అనగా 26 శాతం చొప్పున ఛార్జీలు పెంచారు. పేదలపై పెనుభారం వేశారు. టారిఫ్ సర్దుబాటు పేరుతో రూ.16,699 కోట్లు భారం వేశారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన నాకే ఈ రకరకాల పేర్లు నాకే అర్థం కాలేదు. ఫ్యూయల్ సర్‌ఛార్జీ పేరుతో రూ.5,886 కోట్లు, ట్రూఅప్ ఛార్జీలు రూ.3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూ.5,604 కోట్లు వేశారు. నేనున్నప్పుడు 6 పైసలువేస్తే అది కూడా విద్యుత్ బోర్డే తీసుకునేది. 2019-24 మధ్య 9 సార్లు ఛార్జీలు పెంచి రూ.32,166 కోట్లు భారం వేశారు. మళ్లీ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.6073 కోట్లు, 2023-24లో రూ.6544 కోట్లు ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జెస్టమెంట్ కోసం ఏపీఈఆర్సీలో పిటిషన్ వేశారు. గత ప్రభుత్వం పెంచిన ఛార్జీల భారం గతేడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ప్రజలపై పడింది. పవర్ సప్లై అగ్రిమెంట్, సెకీలు భారంగా అయ్యాయి. కానీ సంతకాలు పెట్టాక వెనక్కి తీసుకుంటే ఫినాల్టీలు కట్టడంతోపాటు, విశ్వతనీయత పోతుంది. అయినప్పటికీ వీటన్నింటినీ సాకుగా చూపి తప్పించుకోవడానికి సిద్ధంగా లేను. ప్రతి నియోజవర్గంలో 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటు భూతాపం పెరిగుతోంది. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ, హైడల్, రెన్యూవబుల్, బ్యాటరీ విద్యుత్ వినియోగించుకునేందుకు కసరత్తు చేస్తున్నాం. కరెంట్‌ను ఇళ్లు, పరిశ్రమలు, వాహనాలకు వాడుతున్నాం. సస్టెయినబుల్ ఎకానమీ ఉండాలంటే గ్రీన్ ఎనర్జీ వినియోగం తప్ప మరో మార్గం లేదు. రాబోయే రోజుల్లో విమానాలు, ఓడలు కూడా గ్రీన్ ఎనర్జీతో నడిచేలా రాబోతున్నాయి. ఎనర్జీని ఎగుమతికి ఉపయోగించుకోబోతున్నాం. 500 గిగా వాట్లు గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేస్తామని ప్రధాని మోదీ అన్నారు అందులో మనం 160 గిగావాట్లు టార్గెట్ పెట్టుకున్నాం. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన్ కింద ప్రతి ఒక్కరి ఇంట్లో కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సూర్యఘర్ కింద 2 కిలో వాట్‌ల విద్యుత్ ఉత్పత్తికి రాయితీ అందిస్తాం. ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకోవాలి. ఒక్కో నియోజకవర్గానికి 10 వేల ఇండ్లపై సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసే బాధ్యత తీసుకోవాలన్నారు.

అక్టోబర్,



# తెలుగు సాహిత్యంలో చెరగని ముద్ర వేసిన మొల్ల

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

తెలుగు సాహిత్యంలో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) చెరగని ముద్ర వేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. తెలుగు సాహిత్యంలో ఆమె రచనలకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. గురువారం మొల్ల జయంతి సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఆమె చిత్రపటానికి మంత్రి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, సామాన్య కుమ్మరి కుటుంబంలో జన్మించిన మొల్లమాంబ శ్రీరాముడిని అచంచలమైన భక్తి ప్రపత్తులతో కొలిచారన్నారు. వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువదించించిన మహానీయురాలు మొల్ల అని కొనియాడారు. తెలుగు వాడుక భాషలోకి ఆమె రచించిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రఖ్యాతగాంచిందన్నారు. మొల్ల తన రచనలలో నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చేవారన్నారు. తెనాలి రామలింగడ వంటి దిగ్గజ కవులకు మొల్ల సమకాలీనరాలు అని చరిత్ర చెబుతోంది. కడపలోని గోపవరం గ్రామంలో జన్మించిన మొల్ల నేటి తరం మహిళాలకు, కవయిత్రిలకు ఆదర్శమని కొనియాడారు. ఆమె రచనలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లయోలా డిగ్రీ కళాశాల లో మాదకద్రవ్యాల వ్యతిరేకత సమాజంలో దాని ప్రభావంపై అవగాహన

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని వైయస్ఆర్ లయోలా డిగ్రీ కళాశాలలో ఈగేలేక్లబ్ లో గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేక సమాజంలో దాని ప్రభావం పై విద్యార్థులు తమ జీవితాన్ని ఎలా నాశనం చేసుకుంటున్నారు అనే అంశంపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్ జోజి రెడ్డి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ వై జి హర్ష వర్ధన్ రెడ్డి ఎంబిబిఎస్ (జనరల్ మెడిసిన్) హాజరై మాదకద్రవ్యాల వ్యసనం వలన కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. వ్యసనాన్ని ఎలా అధిగమించాలి అన్నదానిపై ఆయన విద్యార్థులకు వివరించారు. పోలీసు శాఖ నుంచి ఎస్సై ఎం.విష్ణు నారాయణ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను ఉపయోగించడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆంటోనీ స్వామి, అధ్యాపకులు, ఈగేలెక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్..!

ప్రజా భూమి, చంద్రగిరి:



నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం, దామలచెరువులో పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ ఆటో డ్రైవర్లకు గురువారం కౌన్సిలింగ్ ఇచ్చారు.ఆటో డ్రైవర్లు ప్రయాణికులు పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని,అలాగే ఆటోలకు రిజిస్టర్ పోలీస్ నెంబర్ ఉండాలని తెలిపారు.డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫారం ధరించాలని,లైసెన్స్ కలిగి ఉండాలని,వాహనం ఆర్.సి తప్పనిసరిగా పెట్టుకోవాలని అన్నారు.నియమ నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో శీను,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# చంద్రగిరి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడిగా కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి ..!

**-ఆరు మండలాలకు ఆరుగురుకి అవకాశం కల్పించిన అధిష్టానం**

**-చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామని కొత్త అధ్యక్షుల వెల్లడి**

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలకు ఆరుగురుని పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది.చంద్రగిరి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా కొటాల చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రాపురం మండలం పార్టీ అధ్యక్షునిగా ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడుగా కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి, చిన్నగొట్టిగల్లు మండలం పార్టీ అధ్యక్షుడుగా సింహాల మోహన్, ఎర్రావారిపాళెం మండల పార్టీ అధ్యక్షుడుగా నాగార్జునరెడ్డి, పాకాల మండలం పార్టీ అధ్యక్షుడుగా నంగా నరేష్ రెడ్డిని నియమించారు. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సిఫార్సు మేరకు ఆరుగురుకి మండల పార్టీ అధ్యక్ష పదవులు వరించాయి. ఈమేరకు మండల పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన వారు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నాయకత్వంలో పనిచేస్తూ పార్టీ పటిష్టత కు అహర్నిశలు శ్రమిస్తామని వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వారికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలుపుతూ జగనన్న స్ఫూర్తితో పోరాటాలకు మనమంతా సిద్ధం కావాలన్నారు.

# ఆవిర్భావ సభకు బయలుదేరిన జనసేన పార్టీ నేతలు

## - పార్టీ బలోపేతమే ధ్యేయం

## - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు పులివెందుల ప్రాంతం నుంచి జనసేన నేతలు బయలుదేరి వెళ్లారు. గురువారం ఆ పార్టీ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ వాహనాల ముందు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయా వాహనాల ద్వారా నినాదాలతో సభకు వెళ్లారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పిఠాపురం సభను జయప్రదం చేసేందుకు కృషి చేశామన్నారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేసేందుకు బయలుదేరి వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లికార్జున, ఉమర్, పోలిశెట్టి సాయికుమార్, ప్రసాద్, అబ్దుల్, మహబూబ్ బాషా, మహేష్, మురళీ, సంపత్, అయ్యవారు, వి.హరినాథ్, సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఫైళ్లు దగ్ధం చేయగలరేమో..నిజాల్ని చెరపలేరు : సీఐడీ దర్యాప్తు పూర్తికాగనే చర్యలు చేపడతాం

## : హోంమంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:



మదనపల్లి ఫైళ్ల దహనం కేసులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుల హస్తం ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. సబ్ కలెక్టక్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగి కీలక ఫైళ్లను దగ్ధం చేసిన కేసులో ఇప్పటికే ఆర్డీవో మురళీ,కొత్త ఆర్డీవో హరిప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్‌పై ప్రాథమిక విచారణ అనంతరం సస్పెండ్ చేసినట్లు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ నేతృత్వంలో వేగంగా దర్యాప్తు జరుగుతుందన్నారు. శాసనమండలిలో ఎంఎల్సీలు తిరుమలనాయుడు,దువ్వారపు రామారావు, పర్చూరి అశోక్ బాబు అడిగిన ప్రశ్నకు హోంమంత్రి బదులిచ్చారు. ఇప్పటికే జూనియర్ అసిస్టెంట్ గౌతమ్‌తేజ్ సహా మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులైన పీఏ తుకారం, మాధవ్ రెడ్డి తదితరులను ఏ1,ఏ2,ఏ3గా పేర్కొంటూ విచారణ జరుగుతుందన్నారు. పాత ఆర్డీవో మురళీ నేతృత్వంలో అసైన్డ్ ల్యాండ్ 79,107 ఎకరాలను ఫ్రీ హోల్డ్ కింద 22ఏ రికార్డుల నుంచి బయటకి విడుదల చేసినట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ స్థాయిలో పునర్విచారణ నేపథ్యంలో 22,523 ఎకరాల భూమి విషయంలో నిబంధనలు అతిక్రమించినట్లు తేలిందన్నారు. దీనిపై ప్రాథమిక నివేదిక వచ్చిందని అధికారిక నివేదిక కూడా రావాల్సి ఉందన్నారు. అగ్ని ప్రమాదం వెనుక దాగి ఉన్న అసలు కుట్రలను కూటమి ప్రభుత్వం బయటపెట్టడం జరిగిందన్నారు. అక్రమంగా భూమిని ఆక్రమించాలనుకుని నిబంధనలను అతిక్రమించిన పెద్దిరెడ్డి అండ్ కో కుట్ర వల్లే అగ్నిప్రమాదం జరిగిందన్నారు. మదనపల్లి ఆర్డీవో ఆఫీస్ లో ఫైళ్లను దగ్ధం చేయగలరేమోగానీ నిజాల్ని చెరపలేరని హోంమంత్రి అన్నారు. తప్పు చేసిన వారిని, అందుకు సహకరించిన వారిని వదలబోమని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి పేర్కొన్నారు. 2024లో విశాఖపట్నం ఓడరేవుకు కంటైనర్ల ద్వారా భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు రావడంపై ఎంఎల్సీలు డాక్టర్ కుంభ రవిబాబు, వరుదు కళ్యాణి, చంద్రగిరి యేసురత్నం శాసనమండలిలో ప్రశ్నించారు. విశాఖపట్నం ఓడరేవుకు కంటైనర్ల ద్వారా భారీమొత్తంలో మాదకద్రవ్యాలు దొరికిన కేసు కూడా సీబీఐ పరిధిలో ఉందని హోంమంత్రి అనిత సమాధానమిచ్చారు.

# పటిష్ట ప్రణాళికతో రబీ ధాన్యం సేకరణకు సిద్ధంకండి- రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలి

**- సరైన ప్రణాళిక, పటిష్ట సమన్వయం, నిరంతర పర్యవేక్షణ ముఖ్యం- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విజయవంతంగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయిందని.. ఇదే విధంగా రబీ (2024-25) సీజన్ ధాన్యం కొనుగోలుకు పటిష్ట ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

గురువారం పౌర సరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ, ఎండీ డా. మంజీర్ జిలానీ.. రబీ ధాన్యం సేకరణ సన్నద్ధతపై వర్క్‌షాప్‌తో పాటు ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌స్పెక్షన్ మాడ్యూల్, బఫర్ గోదాముల వినియోగం, కాగిత రహిత డిజిటల్ లావాదేవీలు తదితరాలపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పౌర సరఫరాలు, వ్యవసాయం, సహకార, రవాణా తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చేపట్టాల్సిన చర్యలపై వీసీ, ఎండీ మంజీర్ జిలానీ పలు సూచనలు చేశారు. అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఈ-కేవైసీ తదితర అంశాలను సౌరభ్ గౌర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఖరీఫ్‌కు సంబంధించి 149 రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ద్వారా 16,353 మంది రైతుల నుంచి దాదాపు రూ. 257 కోట్ల విలువైన 1,10,738 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని.. ఇదేవిధంగా రబీకి కూడా సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో ఈ-పంట నమోదు ఆధారంగా చూస్తే రబీలో 20,422 హెక్టార్లలో వరి వేయడం జరిగిందని.. 1,60,413 మెట్రిక్ టన్నుల మేర ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశముందని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని లక్ష్యాల మేరకు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణకు జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఆర్‌డీవోలు, పౌర సరఫరాల డీఎం, డీఎస్‌వో, డీఏవో తదితర అధికారులు సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని.. ధాన్యం సేకరణకు సరైన ప్రణాళిక, పటిష్ట సమన్వయం, నిరంతర పర్యవేక్షణ ముఖ్యమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకుగాను వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, పౌరసరఫరాల డీఎం ఎం.శ్రీనివాసు, డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, ఆర్‌టీవో ఆర్.ప్రవీణ్, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ పాల్గొన్నారు.

# మొల్లమాంబ తెలుగు సాహిత్య సేవలు చిరస్మరణీయం..కవయిత్రి మొల్లమాంబ(మొల్ల) జీవితం ఆదర్శనీయం

## జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



రామాయణాన్ని సంస్కృతము నుండి అందరికి అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోకి అనుమదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) అందించిన సాహిత్య సేవలు, చిరస్మరణీయంగా నిలిచిపోతాయని మొల్ల జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు.

తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కవయిత్రి మొల్ల జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ముఖ్య అతిదిగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు రచయిత్రి కీర్తిశేషురాలు మొల్ల చిరుప్రాయంలోనే శ్రీరామ చరిత్రను వచన కావ్యంగా రచించారన్నారు. మొల్ల చురుకుదనం, ప్రజ్ఞను గమనించిన రాయలువారు ఆమెను సత్కరించి ప్రోత్సహించడం జరిగిందన్నారు. శ్రీకంఠేశ్వరుని దేవాలయం నందు ఐదు రోజుల పాటు రేయింబవళ్లు మల్లమ్మ పద్య రామాయణంను మూడు ప్రతులుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. మొదటి రామాయణ ప్రతి హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి చేరిందని అప్పటి విద్యా శాఖ మంత్రి ఆదేశాలతో ముద్రణ గావించి మొల్ల రామాయణంగా ప్రసిద్ధి పొందిందన్నారు. రెండవ ప్రతి తమిళనాడులోని తంజావూరు సరస్వతీ గ్రంధాలయం మూడవ ప్రతి కడప జిల్లా సి.పి. బ్రౌన్ గ్రంధాయానికి చేరాయన్నారు. తెలుగు సాహిత్య రంగానికి మొల్లమాంబ చేసిన సేవలు, తేట తెలుగు పద్య కావ్యం మొల్ల రామాయణం, చిన్న చిన్న పదాలతో గొప్ప అర్థం వచ్చేలా రచన చేసిన ఆమె సాహిత్య ఔన్నత్యం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి యం లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఏవో ఎస్ శ్రీనివాసరెడ్డి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి. మహేశ్వరరావు, సహాయ బిసి సంక్షేమ అధికారి పి. శ్రీనివాసరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎ రజినీ కుమారి, బి. హేమ ప్రియా, కె.మోజస్, టి. ఆంజనేయులు, పర్యవేక్షకులు ఎస్. జయజ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు, సిహెచ్ గంగాధరం, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనివాస కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

## ఏ ప్రాంతంలో శ్రీనివాస కళ్యాణం జరుగుతుందో ఆ ప్రాంతం సస్యాశ్యామలం అవుతుంది

## - టిటిడి ఛైర్మన్ బీ ఆర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:



అమరావతి రాజధాని వెంకటపాలెం గ్రామంలోని శ్రీ వేంటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 15 వ తేదీ శనివారం సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు నిర్వహించనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు గురువారం తెలిపారు. రాజధాని వెంకటపాలెంలో ఉన్న శ్రీవారి ఆలయ ప్రాంగణంలో టిటిడి ఛైర్మన్ ఈవో జె.శ్యామల రావు, టీటీడీ బోర్డు మెంబర్లతో కలిసి శ్రీనివాస కళ్యాణోత్సవం నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీనివాస కళ్యాణోత్సవం అనంతరం స్వామి వారి దివ్య ఆశీస్సులతో అమరావతి పనుల పునర్నిర్మాణానికి అంకురార్పణ చేస్తామన్నారు. మొదటి విడతగా దాదాపు రూ. 37 వేల కోట్లతో పనులు ప్రారంభించేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో శ్రీనివాస కళ్యాణోత్సవం జరగనుండడం ఆనందంగా ఉందన్నారు. ఏ ప్రాంతంలో అయితే శ్రీనివాస కళ్యాణం జరుగుతుందో ఆ ప్రాంతం సస్యాశ్యామలం అవుతుందని భక్తుల నమ్మకం అని అన్నారు. గురువారం ఉదయం అమరావతి రైతులతో, రైతు సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అమరావతి పునర్నిర్మాణంలో రాజధాని రైతులతోపాటు, ప్రజలు కూడా అంతేకాకుండా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నదే ముఖ్యమంత్రి ఆకాకంక్ష అన్నారు. శ్రీవారి కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని ఛైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులు , రాజధాని రైతులు , వివిధ గ్రామాలు, ప్రాంతాల నుండి ప్రజలు పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు. టిటిడి ఈవో జె.శ్యామలరావు మాట్లాడుతూ శ్రీనివాస కళ్యాణానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు : హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు చెన్నైకి చెందిన ప్రముఖ కళాకారిణి నిత్యశ్రీ మహాదేవన్ చే శ్రీనివాస సంకీర్తనం. సాయంత్రం 5 గంటల నుండి 6.15 గంటల వరకు చెన్నైకి చెందిన ప్రియా సిస్టర్స్ బృందం అన్నమాచార్య సంకీర్తనలు, సాయంత్రం 6.20 గంటలకు ప్రముఖ భగవద్గీత ఉపన్యాసకులు గంగాధర శాస్త్రి చే టిటిడి ధార్మిక, ఆధ్యాత్మిక ఉపన్యాసం, సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు నిర్వహించే శ్రీనివాస కళ్యాణం వ్యాఖ్యాతగా సరస్వతీ పుత్రులు, సహస్ర అవధాని డాక్టర్ మేడసాని మోహన్ వ్యవహరిస్తారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మీ, ఎం. శాంతారామ్, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, సిపిఆర్ఓ డాక్టర్ టి.రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఊట్లవారిపల్లి మార్గంలో చెరువువద్దట్రాక్టర్ బోల్తా.!

ప్రజాభూమి, చంద్రగిరి:



ఊట్లవారిపల్లి-కృష్ణాపురం మార్గంలో కరనం చెరువు వద్ద గురువారం ట్రాక్టర్ బోల్తా పడ్డ సంఘటన చోటుచేసుకుంది. చెరువు కట్టపై ట్రాక్టర్ కు ఎదురుగా కారు వేగంగా రావడంతోకారును తప్పించబోయిచెరువు కట్టపై అదుపుతప్పి ట్రాక్టర్,ట్రాలీతో సహా కరనం చెరువులో బోల్తా పడింది.ట్రాక్టర్ల ప్రయాణిస్తున్న ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు.బోల్తా పడ్డ ట్రాక్టర్ ను జెసిపిల సాయంతో బయటకు తీశారు.కారు నిలపకుండా వేగంగా పాకాల వైపు వెళ్లారు.రోడ్డు మార్గం వెడల్పు తక్కువగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, సింగల్ రోడ్డుగా వున్నఈ మార్గాన్ని సంబంధిత అధికారులు ,నాయకులు స్పందించిఈ రోడ్డు మార్గాన్ని డబుల్ రోడ్డు మార్గం గామంజూరు చేయాలని స్థానికులుకోరుతున్నారు.

## రైతు సంక్షేమ పథకాల లబ్ధికి విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి
### మండల వ్యవసాయాధికారి ముత్యాలరావు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలు ద్వారా లబ్ధి పొందడానికి ప్రతి రైతు విశిష్ట నమోదు సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు తెలిపారు. మండలంలోని రెడ్డి గణపవరం, బుట్టాయగూడెం లలో గురువారం మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ముత్యాలరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం జరుగుతుందని ఇప్పటివరకు మండలంలో 6000 మంది రైతులకు విశిష్ట సంఖ్య నమోదు చేసినట్లు తెలిపారు. ఇంకా కొంతమంది రైతులు ఈ విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకోవలసి ఉందని తెలిపారు. ఈ రైతు విశిష్ట సంఖ్య నమోదు ద్వారా పీఎం కిసాన్,,అన్నదాత సుఖీభవ పథకాలతో పాటుగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు అందించే ఇతర రాయితీలు, సేవలు రైతులకు అందించడం జరుగుతుందని, కాబట్టి సొంత వ్యవసాయ భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు నమోదు చేయించుకోవాలని, అందుకుగాను ఆయా గ్రామాలలో గల రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా రబీ సీజన్లో పంట నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఆయా రైతు సేవా కేంద్రాలలో పరిశీలన నిమిత్తం పంట నమోదు చేసిన రైతుల జాబితాను ప్రదర్శించడం జరిగిందని, రైతులు వాటిని పరిశీలించి వారి యొక్క పంట వివరాలు సంబంధించి పొరపాట్లు ఏమన్నా ఉంటే సరి చేయించుకోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి, ముత్యాలరావు తెలిపారు.

## చిత్రాడలో జరిగే జయకేతనం సభను విజయవంతం చేయాలి
### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు

ప్రజా భూమి, జీలుగుమిల్లి

జనసేన ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి పత్రికలను విడుదల చేశారు. జీలిమిలి మండలంలోని పార్టీ కేంద్రి కార్యాలయంలో పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ గత 11 సంవత్సరాలు అనేక అవాంతరాలను ఎదుర్కొంటూ ముందుకు సాగి ప్రభుత్వంలో పట్టు బిగించిందని అన్నారు. ప్రతి కార్యకర్త నాటి నుండి నేటి వరకు కష్టపడిన కష్టానికి నేటి ప్రతిఫలం దక్కిందని అన్నారు. పోలవరం నియోజవర్గం నుండి వేలాదిమంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



రైతులకు అన్నదాత సుఖీభవ పథకం పెట్టుబడి సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారం జీలుగుమిల్లిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు దాసరి జానకిరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం సీతారామయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించిందని అయితే ఖరీఫ్ సీజన్ దాటి రబీ సీజన్ వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నా పెట్టుబడి సాయం విధులు విడుదల చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం నిధులు వెంటనే విడుదల చేసి రైతులకు అందించాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. చింతలపూడి పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్నారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కోసం రైతులు అనేక రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## 41.15 కాంటూరు పరిధిలోని ఇంటి విలువలు అవార్డు ఎంక్వైరీ, అర్హులందరికీ త్వరలో నగదు జమ చేస్తాం





ప్రజాభూమి ,వేలేరుపాడు

మండలంలోని 41.15 కంటూర్ లెవెల్ లోని చేర్చిన గ్రామాలలో ఇంటి విలువలకు సంబంధించి గురువారం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెట్ సెల్వి ఆదేశాలు మేరకు 41. 15 కంటూర్ పరిధిలో చేర్చిన గ్రామాలైన కొత్తూర్ 138, తూర్పు మెట్ట 83, బోళ్లపల్లి 96,ఎడవల్లి 52, చిట్టెం రెడ్డిపాలెం7, ఎర్రమెట్ట 49 ఆయా గ్రామాల ఇంటి విలువలకు సంబంధించి సభలు నిర్వహించడం జరిగింది. ఈ విషయమై కుటుంబ పెద్దలు మరణించిన యెడల వారి వారసులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఇంటి విలువలను అందరికీ త్వరలో అందేలా చూస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)అధికారి వి. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్థాసిల్దార్ డివి. సత్యనారాయణ, ఆర్ అండ్ బి అధికారులు, ఫారెస్ట్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, పోలీస్ శాఖ, రెవెన్యూ సిబ్బంది, మరియు కట్కూర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


## 18న ఇఫ్తార్ విందు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు నేతృత్వంలో ఈ నెల 18వ తేదీన తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు సంబంధిత నాయకులు తెలిపారు. పట్టణంలోని ఆర్.ఏం.ఎస్. ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, అధిక సంఖ్యలో ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొవాలని మునిసిపల్ చైర్ పర్సన్ మునిసిపల్ డి.ఈ. రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జే.వి. అనిల్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు, భాస్కర్(బాచి), మైనార్టీ నాయకులు డైమండ్ బాబా, హిదాయతుల్లా, అజ్మతుల్లా కోరారు.

## “హొలి పండుగ శుభాకాంక్షలు
### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి



హొలీ పండుగ జరుపుకునే తెలుగు ప్రజలందరికీ హొలీ పండుగ సందర్భంగా గురువారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు . మీ అందరి జీవితాల్లో రంగులు ఆనందం నిండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ హొలి వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు. మీ కుటుంబంతో కలిసి హొలిని ఆనంద జీవితం సాగాలని కొత్త కొత్త రంగుల ప్రపంచ కలలను సాకారం చేసుకోవాలని వారు కోరారు. హొలీ పండుగ సందర్భంగా మరో సారి తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు వారు తెలిపారు.

## జూన్ 2025 నాటికి నిర్వాసితుల పునరావాసం పూర్తి కావాలి
### పోలవరం ప్రాజెక్టు పరిశీలన అధికారి అభిషేక్.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



రానున్న వర్షాకాలంలో గోదావరికి సంభవించే వరదల దృష్ట్యా జూన్ 2025 నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందజేసిన నిర్వాసితులను వారి కోసం నిర్మించిన పునరావాస కాలనీలకు తరలించాలని పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక అధికారి అభిషేక్ తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ పరిశీలన అధికారి అభిషేక్ గురువారం ఏలూరు జిల్లాలోని పోలవరం ముంపు మండలాలైన పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు గ్రామాలకు సంభందించిన నిర్వాసితులకు పునరావాస, పునరాశ్రయం సంబంధించి ఆర్ అండ్ ఆర్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ., కే.ఆర్.పురం మరియు ఆర్ అండ్ ఆర్ ఆఫీసర్, ఆర్.డి.ఓ., జంగారెడ్డిగూడెం, సంభందిత ట్రైబల్ వెల్ఫేర్, హౌసింగ్, ఆర్&బి, పంచాయతి రాజ్ ఏపీ డబ్ల్యు ఐడీసీ ఇ ఇ, డి ఇ ఇ లతో, పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కుకునూర్, వేలేరుపాడు మండలాల తహసీల్దార్లు, కే.ఆర్.పురం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశంనిర్వహించారు.ఈ సమావేశంలో సంభందిత అధికారులకు జూన్, 2025 గోదావరి వరదలు సంభవించేలోగా ముంపు గ్రామాలలో ఉన్న నిర్వాసితులకు పునరావాసం, పునరాశ్రయం కల్పించుటకు ముందస్తు ప్రణాళికతో తగు చర్య తీసుకోవలసిందిగా అదేశాలు ఇచ్చారు.

పోలవరం ప్రాజెక్ట్ కు సంబంధించి కుక్కునూర్, వేలేరుపాడు మండలాలలో ముంపుకు గురగు 15 హేబిటేషన్ లకు ఆర్ అండ్ ఆర్ స్కీం మార్చి నెల 20వ తేది లోగా సమర్పించవలసినదిగా ఐటీడీఏ పీవోను ఆదేశించారు.పోలవరం మండలం లోని ఎల్ ఎన్ డి పేట పునరావాస కాలనీని అధికారులతో సందర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్దేశిత గడువు లోగా పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ, నిర్వాసితులకు ప్యాకేజీ సక్రమంగా అందించుటకు అధికారులు నిబద్ధతతో పని చేయాలని ఆదేశించారు.

## పన్ను చెల్లిస్తే సన్మానం....-చెల్లించకపోతే జప్తులే -మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా అధిక మొత్తంలో పన్నులు చెల్లించే వారందరూ సకాలంలో పన్నులు చెల్లిస్తే వారందరికీ సన్మానం చేయడంతో పాటు కార్యాలయంలో వారికి అవసరమున్న పనులను సకాలంలో పూర్తి చేస్తామని, పన్నులు చెల్లించకుండా మొండికేస్తే వారి ఆస్తులను జప్తు చేయడానికి వెనకాడమని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో రాజశేఖర్ రెడ్డి, గంగ రత్నమ్మ లకు సంబంధించిన ఇంటి పన్ను రూ.93.697 లను పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులకు చెక్కు రూపంలో పన్ను బకాయిలను చెల్లించారు. దీంతో వారిని మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు అధికారులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పన్నుల వసూళ్ల కోసం హిందూపురం పురపాలక సంఘంలో నూతన ఒరవడిని తీసుకురావడం జరిగిందన్నారు. పట్టణ వ్యాప్తంగా అధిక మొత్తంలో పన్నులు చెల్లించే వారి జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. వారి ఇళ్ల వద్దకు వెళ్లి అధికారులు జప్తు నోటీసులు ఇస్తున్నారని, జప్తు నోటీసులు తీసుకోక ముందే చెల్లించాల్సిన పన్ను మొత్తం చెల్లిస్తే వారందరికీ ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. సకాలంలో పన్నులు చెల్లించని వారి ఆస్తులను జప్తు చేయడానికి అవసరమైన చర్యలను తీసుకుంటామన్నారు. పట్టణ వాసులందరూ సకాలంలో పన్ను చెల్లించి, పట్టణ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారిని అలివేలమ్మ, రెవెన్యూ అధికారిని విజయభారతి, రెవెన్యూ ఇన్స్ పెక్టర్లు రాము, జకావుల్లా, రామాంజనేయులు, టెక్నికల్ అధికారి బండి ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన రీజనల్ జాయింట్ డైరెక్టర్-ముగిసిన జూనియర్ ఇంటర్ పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1వ తేదీ నుంచి ప్రారంభం అయిన జూనియర్ ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా ముగిశాయి. చివరి రోజు గురువారం ఇంటర్మీడియట్ బోర్డు కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ రవి నాయక్ హిందూపురం పట్టణంలో నారాయణ, సప్తగిరి, బాలాజీ, బాలయేసు పరీక్షా కేంద్రాలను పరిశీలన చేశారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు జరిగిన పరీక్షకు సెట్ నెంబర్- 2 ప్రశ్నా పత్రాలను ఉపయోగించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘునాథ్ రెడ్డి తెలిపారు. అదే విధంగా 11,766 మంది జనరల్ విద్యార్థులకు గాను 11,388 మంది విద్యార్థులు హాజరయ్యారు. 378 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 1156 మంది విద్యార్థులకు గాను 1068 మంది విద్యార్థులు హాజరయ్యారు. 88 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం మీద 12,922 మంది విద్యార్థులకు గాను 12,456 మంది విద్యార్థులు హాజరు కాగా 466 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఈ పరీక్షలను జిల్లా పరీక్షల స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవ ప్రసాద్, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు సురేష్ బాబు, రామరాజు, శ్రీనివాసరెడ్డి తో పాటు డిస్ట్రిక్ట్ బల్క్ ఇన్చార్జి వెంకటేశ్వర ప్రసాద్ లు పర్యవేక్షించారు. జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాతంగా ముగిశాయన్నారు. పరీక్షలను పూర్తి కావడంతో జూనియర్ ఇంటర్ విద్యార్థు లు పరీక్షా కేంద్రం నుంచి కేరింతలు కొడుతూ బయటకు వచ్చి స్నేహితులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.

## అనంతలో నారా లోకేష్ పై ప్రైవేట్ కేసు
### - అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ అండ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేసిన వైసిపి సీనియర్ నేత చవ్వా రాజశేఖర్ రెడ్డి

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము




మంత్రి నారా లోకేష్ పై అనంతపురంలో గురువారం ప్రైవేట్ కేసు నమోదయింది. వైఎస్ఆర్సిపి కి చెందిన ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని ఫోటోల మార్ఫింగ్ జుగుప్సాకరమైన వ్యాఖ్యానాలు చేసిన కూటమి ప్రభుత్వంలోని టిడిపి జనసేన, పార్టీల వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వైయస్సార్సీపి సీనియర్ నేత రాజశేఖర్ రెడ్డి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అండ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కేసు వేశారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ, 21 డిసెంబర్ 2024న తాను సోషల్ మీడియా పోస్టింగులను పరిశీలిస్తుండగా, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీమంత్రి విడదల రజిని, ఆర్కే రోజాల ఫోటోలను మార్ఫింగ్ చేసి అత్యంత అసభ్యకరంగా, అశ్లీలంగా, అసహ్యంగా వ్యాఖ్యానాలు చేస్తూ పోస్టింగ్లు పెట్టారని తెలిపారు. క్రైస్తవులు పవిత్రంగా భావించి పూజించే యేసుక్రీస్తు ముఖాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫేస్ బదులు మార్ఫింగ్ చేసి కించపరిచేలా పోస్టింగ్స్ చేశారని పేర్కొన్నారు. దీనిపై అదే రోజు(21 డిసెంబర్ 2024న) అనంతపురం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ కి ఫిర్యాదు చేశామన్నారు. అయితే కేసు నమోదు చేయలేదని, అనంతరం జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు పంపామన్నారు. అయితే అక్కడి నుంచి కూడా ఎలాంటి స్పందన, పోస్టింగ్ చేసిన వారిపై చర్యలు లేకపోవడంతో నేడు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కార్యకర్తలు సోషల్ మీడియా ఇన్ఫ్లెన్సర్లపై విచ్చలవిడిగా కేసులు నమోదు చేస్తున్నారని, వైసిపి కార్యకర్తల కన్నా దారుణంగా తెలుగుదేశం పార్టీ, కూటమికి చెందినవారు ఫోటోలు మార్ఫింగులు చేస్తూ, జుగుప్సాకరంగా వ్యాఖ్యానాలు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని చవ్వా రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో వారికి సంబంధించిన వారు సోషల్ మీడియాలో ఏమి చేసినా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో పోలీసులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమకు పోలీసుల వద్ద న్యాయం జరగకపోవడంతో కోర్టును ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో కోర్టుకు వచ్చినట్లు సంబంధిత న్యాయవాది పేర్కొన్నారు.

## మహిళలు ప్రగతి బాటలో పయనించాలి
### -సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి
### -ఎస్పీ వి.రత్న, జూనియర్ సివిల్ జడ్జ్ లలితా లక్ష్మి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళలు సమస్యలపై అవగాహన పెంచుకొని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న, స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట పేర్కొన్నారు. గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ మండల పరిధిలోని డీసీ కన్వెన్షన్ హాలు లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు కృంగిపోకుండా వాటిపై అవగాహన పెంచుకొని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. అలాగే మహిళలకు భద్రతపరంగా పోలీసు శాఖ ఎప్పుడు తమ వంతు సహకారం అందిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రస్తుతం చట్టాలు ఎన్నో మహిళలకు అనుకూలంగా ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల్లో చిన్నప్పటి నుండి ధైర్యాన్ని నూరిపోస్తూ ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని, ఓవైపు కుటుంబాన్ని చూసుకుంటూ మరోవైపు సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. అదేవిధంగా మహిళలు పనిచేసే ప్రాంతాల్లో లైంగిక వేధింపులు ఉంటే వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ, మహిళలను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలను తీసుకోవడం జరుగుతోందన్నారు. మహిళల సమస్యల కోసం ప్రత్యేకంగా ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో విషయాలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు చూపుతున్నట్లు తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, సందేశాలు పంపిన వెంటనే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో సమాజ అభివృద్ధికి సహకారం అందిస్తున్న పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వీకే మహేష్, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా సర్వే పూర్తి చేయాలి
### -మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘం వ్యాప్తంగా ఇప్పటికే ప్రారంభమైన పి-4 సర్వేను (పబ్లిక్, ప్రయివేట్, పీపుల్ పార్టనర్షిప్) పక్కాగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ తన చాంబర్ లో సర్వేకు సంబంధించిన పోస్టర్ లను సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, హిందూపురం పుర పాలక సంఘ వ్యాప్తంగా దాదాపు 38 వేల గృహాలకు సర్వే చేయాల్సి ఉందని చెప్పారు. ప్రతి అధికారి పక్కా ప్రణాళికతో ప్రతి రోజూ సర్వే చేయాలన్నారు. 3-4 సర్వేపై ఇప్పటికే శిక్షణ నిర్వహించినందున, ఎటువంటి అనుమానాలకు తావులేకుండా జాగ్రత్తగా చేయాలని సూచించారు. ప్రజలు వారి వృత్తుల రీత్యా ఉదయమే బయటకు వెళ్ళి, సాయంత్రం తిరిగి వచ్చే అవకాశం ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వే చేయాలని సిబ్బందికి సూచించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనున్నట్టు తెలిపారు. ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడుగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ విధానం అవలంభించనుందని చెప్పారు. ప్రజలు అందుబాటులో ఉండే సమ యంలో ఒక్కొక్కరూ రోజుకు కనీసం 90 వరకు సర్వేలు పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి ఆదేశించామన్నారు. సర్వేను మరింత సరళతరం చేయడం కోసం క్యూఆర్ కోడ్ కూడిన గోడ పత్రికలను ప్రభుత్వం విడుదల విడుదల చేసిందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సర్వేను పూర్తి చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈ పోస్టర్ లను అన్ని సచివాలయాలతో పాటు మున్సిపల్ కార్యాలయంలో గోడలకు అతికించి వివిధ పనుల నిమిత్తం వచ్చిన పౌరుల సెల్ ఫోన్ ఉపయోగించి సర్వేను పూర్తి చేసే విధంగా సిబ్బందికి సూచించామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వేను సర్వేను పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఈ మోహన్, టెక్నికల్ అధికారి బండి ఆనంద్ రాజు, జూనియర్ అకౌంట్స్ అధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పేదలను ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు

### 27 మందికి 25,22,204 రూపాయల చెక్కులు పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్




ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ 27మందికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ సిఫార్సులతో తున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. ఆరు నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని అనేక మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరులో జ్యోతుల నెహ్రూ కృషి చేశారు అని నవీన్ అన్నారు.ఈ మేరకు జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాలకు సంబంధించి 27 మందికి 25,22,204 రూపాయలు చెక్కులను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, వీరం రెడ్డి, కాశిబాబు, ఉంగరాల రాము, నీలం శ్రీను, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, కోదూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, ముత్యాల సత్యనారాయణ, సూరిశెట్టి వెంకట శివ, బీసెట్టి సూరిబాబు, కాకిలేటి రాయుడు, బాలకృష్ణ, ఆ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## హిజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం స్నాతకోత్సవం

### పలువురు మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక టవర్ కాలనీలో గల హిజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పాస్టర్ పి సురేంద్ర, నీలు ఆధ్వర్యం లో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు నెలల కాలంగా స్త్రీలకు ట్రైలరింగ్ కోచింగ్ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ ముఖ్య అతిథులు దైవజనులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ హిజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దైవజనులు పాస్టర్ పి సురేంద్ర కుమార్ గారు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జేవిఆర్ గ్రూప్స్ అధినేత జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, వెలిశెట్టి బుజ్జి , బద్ది సురేష్, జిల్లా పాస్టర్ల అధ్యక్షులు దొమ్మిటి సామ్యూల్ సాగర్, జిల్లా గౌరవ అధ్యక్షులు జోసెఫ్ బెన్నీ ,జిల్లా సెక్రటరీ సీరం ఐజాక్, జిల్లా ఎక్సిక్యూటివ్ సెక్రెటరీ విక్టర్ అని జ్యోతుల సామ్యూల్ , ట్రెజరర్ మిస్స విజయ్ కుమార్, జిల్లా అడ్వైసర్ జాన్ డేనియల్, రీజినల్ చైర్మన్ యోబు, జగ్గంపేట అధ్యక్షులు వెలిసెట్టి రాంబాబు, పాల్గొన్నారు

## ఆవిర్భావ సభకు అందరూ హాజరు కావాలి: తుమ్మలపల్లి రమేష్

ప్రజాభూమి జగ్గంపేట



జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు జగ్గంపేట నుంచి భారీ సంఖ్యలో హాజరవ్వాలని జనసరఆవిర్భావ సభ జగ్గంపేట నియోజకవర్గం కోర్డినేటర్లు గాంధీ, శ్యాంసుధాకర్, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ఈరోజు జగ్గంపేట నియోజకవర్గం లో అన్ని గ్రామాలు తిరిగి ప్రజల్ని ఆహ్వానిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాందీపు, వెంకన్నబాబు, కనకరాజు,సద్గురుమూర్తి, మాదారపు వీరబాబు,పితాని వీరబాబు, ఇతరులు పాల్గొన్నారు

## జనసేన జయకేతనం సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంనకు సంబంధించి సభను భారీ ఎత్తున ఏర్పాటు చేయనున్నారు ఈ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ గ్రామంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. శుక్రవారం జరిగే ఈ సభకు లక్షలాదిమంది జనసైనికులు వస్తారని అంచనా వేస్తున్నారు. డిజైన్లతో ఏర్పాటు చేసిన స్టేజి అందర్నీ ఆకట్టుకున్నాయి. సభకు హాజరయ్యే వాళ్ళకు కనిపించేలా పలు స్క్రీన్లను బారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మినహా అన్ని స్థాయిల్లో ఉన్న జనసేన నాయకులు హాజరయ్యారు.

## మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా ఘనంగామెగా రక్తదాన శిబిరం .

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరంలో జాతీయ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ గురువారం ఏర్పాటు చేశారు.ఈ మేరకు ఆసుపత్రి సూపరిడెంట్ శైలజ మాట్లాడుతూ జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ మోర్త వెంకటేష్, యోహానులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని, ఈ రక్తదాన శిబిరం వల్ల రక్తం అవసరమైన వారికి వెంటనే అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో వైద్యులు సౌమ్య, రమేష్, ల్యాబ్ టెక్నీషియన్లు త్రిమూర్తులు,మధు,రవి,సౌజన్య, శ్రీను,గణేశులు పాల్గొన్నారు.

## 15న అమరావతిలోజరిగే శ్రీనివాస కళ్యాణంకు ఆహ్వానం పలికిన టీటీడీ పాలకమండలి

ప్రజా భూమి జగ్గంపేట





రాజధాని అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో గల శ్రీవారి ఆలయంలో ఈ నెల 15వ తేదీన శ్రీనివాస కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. అ ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గవర్నర్, చీఫ్ జస్టిస్, మంత్రులు, ఎమ్మెల్యేలకు టిటిడి పాలకమండలి సభ్యులు అమరావతి గ్రామాల్లోని ప్రజలందరికీ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని 28 గ్రామాలకు రైతులు ప్రజలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన టిటిడి పాలక మండలి చైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు, జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, పనబాక లక్ష్మి, తదితర బోర్డు సభ్యులు హాజరై శ్రీనివాస కళ్యాణం కనులారా వీక్షించి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతారని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మంత్రులు నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, వేగుళ్ల జోగేశ్వరరావు, బండారు సత్యానందరావు, ఆరు మిల్లి రాధాకృష్ణ, బేబీ నాయన, యనమల దివ్య, వనమాడి కొండబాబు, భాష్యం ప్రవీణ్, వేమిరెడ్డి శాంతి, రెడ్డమ్మ, కళా వెంకట్రావు, విష్ణుకుమార్ రాజు, పూసపాటి అతిధి, కొణతాల రామకృష్ణ, భాష్యం ప్రవీణ్ తదితర లకు ఆహ్వాన పత్రికలు అందించారు.

## జనసేన రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవంకి నామకరణం చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జయకేతనం

### నేడే ఆవిర్భావ భారీ సభ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఈ నెల 14న శుక్రవారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం కాకినాడలోని జనసేన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెల్లడించారు. పిఠాపురంలోని చిత్రాడ గ్రామం వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్నజయకేతనం సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు.

ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామన్నారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెడతామన్నారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని మనోహర్ వివరించారు. అనంతరం జయకేతనం పోస్టర్ను ఆవిష్కరించారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అధ్యక్షుడు తోట సుధీర్, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), బత్తుల బలరామకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జన సైనికులు నాయకులు పాల్గొన్నారు

## ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ బడ్జెట్ సర్వసభ్య సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండల సర్వసభ్య సమావేశం మండల ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి ( బుజ్జి ) అధ్యక్షతన గురువారం జరిగింది. మండల ప్రజలకు పారిశుధ్య పనులకు ట్రాక్టర్లు,రైతులకు భారకాలు, డ్రమ్ములు, విత్తనాలు అందజేయడం జరిగింది. ఈ కార్యాలయం లో గొల్లపల్లి నరసింహ మూర్తి గారు మాట్లాడుతూ మండలంలోని 5 గ్రామాలకు పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామంలలో పారిశుధ్య పనులు చక్కగా జరిగి ప్రజలు బాగుండాలని చెప్పి ట్రాక్టర్లు ఇవ్వడం జరిగిందని,మండలంలో ఎవరైతే ఎస్ సి రైతులు వున్నారో ఎవరైతే ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారో వారికీ భరకాలు, డ్రమ్ములు అందచేయడం జరిగిందని, అదేవిధంగా అగ్రికల్చర్ లో భాగంగా చిన్న కారు రైతులు ఎవరైతే వున్నారో వారిని ఏవో గుర్తించి ఆయా గ్రామాలకు కొత్త విత్తనాలను కూడా పంపిణి చేయడం జరిగిందని, తదుపరి వెలుగు సిబ్బందికి అక్షర భారతి కార్యక్రమం ద్వారా వారికీ కిట్లు మరియు గౌరవ వేతనంగా 400 రూపాయలు ఇవ్వడం జరిగింది అని,అదే విధంగా ఎర్రవరం గ్రామంలో ఇటువల ఎన్ఆర్ఐజిఎస్ పథకం (ఉపాధి హామీ పథకం)లో పని చేస్తూ ప్రమాదం జరిగి చనిపోయిన ఒక వ్యక్తికి 50 వేల రూపాయలు రావడం జరిగింది అని ఆయన తెలియజేసారు. శాసన సభ్యులు వరపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు పెద్దలు, పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమాలు చేపట్టినందుకు చాలా సంతోషంగా ఉందని, గతంలో ఇలాంటి కార్యక్రమాలు జరగ లేదని,మండలంలో ఈరోజు శుభదినంగా భావిస్తున్నాని ఆయన అన్నారు.

## డ్రైవర్ రమణ ను తక్షణం విధుల్లోకి తీసుకోకపోతే....జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలు

### రాష్ట్రవ్యాప్తం కాబోతున్నాయి..
### ఏలేశ్వరం ఆర్టీసీ డిపో జేఏసీ సమావేశం తీర్మానం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం ఆర్టీసీ డిపో కి చెందిన డ్రైవర్ ఎస్ వి రమణ ను సస్పెండ్ చేసిన తర్వాత గత 20 రోజులుగా గేట్ మీటింగ్ పెట్టి కార్మికులంతా ఎర్ర బ్లాడ్జిలు తగిలించుకొని విధులకు హాజరవుతూ నిరసనను చేపట్టారు. అంతేకాకుండా గత పదమూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలు సైతం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎంయుఏ కార్యదర్శి కే త్రిమూర్తులు మాట్లాడుతూ, ఆర్టీసీ లోని అన్ని సంఘాల కార్మికులంతా ఏకమై ఎర్ర బ్లాడ్జీలతో నిరసన తెలుపుతూ విధులకు హాజరై ఆందోళన చేస్తున్నప్పటికీ, ఆర్టీసీ యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోవడం తో , నిన్నటి నుంచి తుని మరియు ఏలేశ్వరం డిపో కార్మికులు, కాకినాడ డిపో లోని డి పి టి ఓ కార్యాలయం వద్ద సైతం ఈ రిలే నిరాహార దీక్ష శిబిరాలు ఏర్పాటు చేసి, ఆందోళన కొనసాగుతున్నారని, ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం డ్రైవర్ ఎస్ వి రమణ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనిచో ఆందోళన రాష్ట్రవ్యాప్తం అవుతుందని, ఏలేశ్వరం డిపో పేరు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగుతుందని అన్నారు. ఈరోజు నిరాహార దీక్ష ను సిహెచ్ వెంకటలక్ష్మి, వై రాజ్యలక్ష్మి అనే కండక్టర్లు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో, ఎన్ ఎం యు ఏ కార్యదర్శి కే త్రిమూర్తులు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు బి కుమార్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్ పి రావు మరియు అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## అడబాలకు అభినందనలు తెలిపి సత్కరించినరాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అడబాల కు అభినందనలు జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న పార్టీ నగర శాఖ ఉపాధ్యక్షులు, దిశ కమిటీ సభ్యులు అడబాల సత్యనారాయణ ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఘనంగా సత్కరించారు. స్థానిక జనసేన పార్టీ కంట్రోల్ రూమ్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల అడబాలను సత్కరించారు. పార్టీకి పూర్తిస్థాయి సేవకుడిగా తాను అందిస్తున్న సేవలను గుర్తించి సత్కరించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ, శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్, జిల్లా పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబు, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ ,కార్యాలయం నిర్వాహకులు వి ఎస్ కే చక్రవర్తికి అడబాల కృతజ్ఞతలు తెలిపారు.

## 15న ప్రతి గ్రామంలో స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర జరగాలి

### జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




జిల్లాలో ఈ నెల 15 వ తేదీన ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛంద్రా – స్వర్ణాంధ్ర కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా అధికారులు,రెవిన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో కలెక్టర్ టేలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాప్ నందు స్వచ్ఛంద్రా కార్యక్రమాల వివరాలను నమోదుచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ఒక అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఈనెల 15 వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయలు మార్కెట్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి , ప్రజలకు కలిగే మేలు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి చెరువులను ఈ కార్యక్రమంతో పరిశుభ్రపరచాలన్నారు. పర్యావరణానికి హాని లేని వస్తువులను మాత్రమే ప్రజలు వినియోగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్ లైన్ లో పొందుపరచాలన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలపై రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. శ్రద్ధతో నిక్కచ్చిగా కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు.

సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మండల తహశీల్దారు, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు వైద్య పరీక్షలు

**పౌష్టికాహారం అందజేసిన ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్.**



ప్రజా భూమి, లేపాక్షి

లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. గర్భవతులు పౌష్టికాహారాన్ని క్రమం తప్పక తీసుకోవాలన్నారు. వ్యాక్సిన్లను ప్రభుత్వ ఆసుపత్రిలోనే వేయించాలన్నారు. ప్రసవాలను ప్రభుత్వ వైద్యశాలల్లో చేయించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రమామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చోలసముద్రం కరణం రమానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు సంపూర్ణ పోషకాహారాన్ని అంద జేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, వీరభద్రాలయ చైర్మన్గా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు. పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు వివిధ రాష్ట్రాల్లో పలు ప్రచార బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తన జీవితకాలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పోషకాహార విలువలు గల పౌష్టికాహారాన్ని అందజేస్తానన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో కూరగాయలు, పశువుల సంత వేలం




ప్రజాభూమి, ముదిగుబ్బ

ప్రతి శుక్రవారం ముదిగుబ్బ నడిబొడ్డున నిర్వహించే కూరగాయలు వారపు సంత వేలము ఈనెల 21న నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మంజులాదేవి గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. 1-4-2025 నుండి ఒక సంవత్సరం కాలానికి సంబంధించి వేలము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలములో పాల్గొనదలచిన వారు ఐదు లక్షల ఆస్తి ధ్రువీకరణ పత్రంతో పాటు రూ.2 లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించాలాన్నారు. వేలంలో పాల్గొనేవారు గ్రామపంచాయతీకి ఇతరత్రా రూపంలో అప్పు ఉండరాదని, వేలం దక్కించుకున్న వారు నిర్ణయించిన గడువు లోపల మొత్తాన్ని చెల్లించాలని, చెల్లించని యెడల తిరిగి వేళము నిర్వహించే అధికారం గ్రామపంచాయతీకి కలదు అన్నారు. వేలం దారుడు తన కాల పరిమితులు తిరిగి సబ్లీసులకు ఇవ్వరాదని వీటిపై అన్ని విషయాలలో గ్రామపంచాయతీదే తుది నిర్ణయం అని పేర్కొన్నారు.

## బాలయేసు లో ఘనంగా హెూలీ సంబరాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని బాలయేసు విద్యాలయంలో గురువారం ముందస్తు హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధ్యక్షులు బలరామిరెడ్డి, పాఠశాల హెచ్ఎం శారదాలు మాట్లాడుతూ, ప్రకృతిలోని రంగులన్ని జీవితత్వాన్ని బోధిస్తాయన్నారు. చిన్నారుల జీవితాలు కూడా రంగులమయంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. మారిన కాలానుగుణంగా నేటి విద్యార్థులకు పండుగలు, వాటి విశిష్టత గురించి అవగాహన తక్కువగా ఉందన్నారు. అందువల్లే విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు పండుగల గురించి వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్, సీటు బెల్టుతో ప్రయాణం సురక్షితం

**ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.**



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ప్రతి ఒక్క పౌరుడు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు వేసుకొని ప్రయాణించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పిలుపు నిచ్చారు. స్థానిక నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుండి 8:15 గంటల వరకు నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో రవాణా శాఖ సేవలపై, సమస్యలపై నేరుగా ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచనలు ఇచ్చారు. పలువురు ప్రజలు నేరుగా పలు సమస్యలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్స్ లైసెన్స్ తీసుకోవాలని, ప్రతి ఒక్క పౌరుడు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు వేసుకొని సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ సందర్భంగా 17 మంది ఫోన్ ద్వారా పలు రకాల సమస్యలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి వీర్రాజు, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి మహేష్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని భాష్యం పాఠశాలలో గురువారం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సల్మా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఎస్.పి మహేష్, విశిష్ట అతిథిగా అఖిలభారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ ఉమర్ ఫారూక్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించే సమయంలో వారందరికీ విద్యతో పాటు విలువలను నేర్పించాలని సూచించారు. చిన్నప్పటి నుంచి మానవతా విలువలను నేర్పించడం వల్ల ఆ విద్యార్థులు పెద్దవారు అయ్యాక అదే విలువలను పాటిస్తారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహంగా ఉంటూ సెల్ ఫోన్ వాడటం వల్ల జరిగి అనర్థాలను గురించి వారికి సమగ్రంగా వివరించాలన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులను పుస్తకాల పురుగులుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ విద్యతో పాటు వారికి ఆటపాటలలో సైతం భాగస్వామ్యం చేయాలన్నారు. అనంతరం డి.ఎస్.పి చేతులు మీదుగా విద్యార్థులకు విద్యార్థుల ప్రగతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అతుకూరి మొల్లమాంబ తెలుగు భాష కోసం కృషి చేయడం మనందరికీ గర్వకారణం

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్





ప్రజా భూమి బ్యూరో, అనంతపురం

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్‌లో గురువారం అతుకూరి మొల్లమాంబ జయంతి మహెూత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కుమ్మరి శాలివాహన వర్గాల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ తో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి అతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అతుకూరి మొల్లమాంబ రాయలసీమలో పుట్టడం తెలుగు భాష కోసం కృషి చేయడం మనందరికీ గర్వకారణం అని, మన జిల్లా అధికా రులకు తెలుగులో లేఖలను పంపాలని, మాట్లాడాలని, పేద ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలుగును ఉపయోగించాలని తరచుగా చెప్పడం జరుగుతున్నదన్నారు. అలాగే ఈ రాష్ట్రానికి ఐఏఎస్ అధికారిగా పనిచేస్తూ దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తయిందని, నేను అర్థం చేసుకున్నది తెలుగు మాట్లాడగలగాలి తెలుగులో మాట్లాడేది అర్థం చేసుకునే విధంగా నేను తెలుగు భాషను నేర్చుకోవడం జరిగిందని, ఈ మూడు పనులు నేను చేయగలిగానని, అదేవిధంగా జిల్లా యంత్రాంగానికి తెలుగులోనే మాట్లాడడం తెలుగు లోనే సమావేశాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు.అతుకూరి మొల్ల మాంబ వారి జయంతిని జరుపుకోవడం, ఇతిహాసాల గురించి తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ,శ్రీ శ్రీ అతుకూరి మొల్లమాంబ రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లా గోపవరం మండలం, గోపవరం గ్రామం జన్మించి వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులో కేవలం ఐదు రోజులలో రాసి ప్రతి ఒక్కరికి రామాయణాన్ని తెలుగులో అర్థమయ్యే విధంగా రచించారన్నారు. అటువంటి వారిని భవిష్యత్తు తరాల పిల్లలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలు ఈ సమాజంలో ముందుకు రావడానికి ఎంతో కృషి చేస్తే గాని వారి అభివృద్ధి సాధించలేరని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా కుమ్మర శాలివాహన వర్గాల ప్రజలు వారి కులవృత్తు లలో చాలా ఇబ్బందులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా ప్రయత్నం చేసి వారికి ఎక్కువ రుణాలు ఇప్పించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థినీలకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ. మలోల, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, కుమ్మర శాలివాహన స్టేట్ ప్రెసిడెంట్ ఓబుళపతి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, సంఘ నాయకులు ఓబులేసు, పోతులయ్య వెంకటరమణ, వి. రమణ, భానుకోట రామాంజనేయులు, గోపాల్, సహకార సంఘాల నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## యువత పేరుతో వైసీపీ కొత్త డ్రామాలకు తెర లేపింది

### మీరే ఫీజు బకాయిలు పెట్టి.. మళ్లీ నిరసనలు చేస్తారా?

### వైసీపీ యువత పోరుపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం




ప్రజాభూమి, అనంతపురము

అధికారంలో ఉన్నప్పుడు రూ.లక్షల కోట్లు అప్పులు చేసి, ఇప్పుడు నిరసల పేరుతో వైసీపీ డ్రామాలు ఆడుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. బుధవారం వైసీపీ చేపట్టిన యువత పోరు కార్యక్రమంపై గురువారం ఆయన స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన తర్వాత ఉనికి కోసం.. ఇలాంటి పెయిడ్ నిరసనలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మీ పాలనలో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో ఈ ఏడాది ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్లు చెల్లించిందన్నారు. ఇంకా వైసీపీ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తెలుగుదేశం ప్రభుత్వంలో విడతల వారీగా చెల్లిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి ఖజానాను ఖాళీ చేసిందని, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి యువత పోరు పేరిట వీధి నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధంగా ఉన్నామని మా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారన్నారు. కానీ చర్చకు రాకుండా కేవలం నినాదాలు చేసి.. గందరగోళం సృష్టించారని, వైసీపీ ఎమ్మెల్సీలపై విమర్శలు చేశారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై మాట్లాడేందుకు కూడా ప్రభుత్వం రెడీగా ఉందన్నారు. మొదట్లో ఫీజు పోరు అని.. ఆతర్వాత యువత పోరుగా మార్చారంటే.. అసలు ఏ అంశంపై పోరాడుతున్నారో వారికే స్పష్టత లేదన్నారు. పైగా అనంతపురంలో కొందరు నాయకులు తమ స్థాయి మరచి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ మాట్లాడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కచ్చితంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తుందని, ఉద్యోగాలు కూడా కల్పిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు..

## విద్యతోనే సమాజాభివృద్ధి -ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్




ప్రజాభూమి హిందూపురం టౌన్

విద్య ద్వారానే సమాజం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మునిసిపల్ ఓరియంటల్ హైస్కూల్ లో సరస్వతి పూజా, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబలం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థుల జీవితంలో ఎంతో ముఖ్యమన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు చదివి ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. విద్య లేనివాడు వింత పశువు అన్న చందంగా కాకుండా విద్య నేర్చుకోవడం వల్ల సమాజంలో ప్రత్యేక గౌరవ ప్రతిష్టలు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు గురై పిల్లలను చదివిస్తుంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని పిల్లలను ఆశీర్వదించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ను ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అయూబ్, పాఠశాల కమిటీ ఛైర్మన్ షేక్ మాలిన, వైస్ చైర్మన్ మురళీధర్, అసిస్టెంట్ హెచ్.ఎమ్. రామిరెడ్డి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ దివ్యాంగ ఉద్యోగులకు హేతుబద్ధీకరణలో న్యాయం చేయాలి

**-దివ్యాంగ ఉద్యోగులకు ఫీల్డ్ విధులు,సర్వేల నుండి మినహాయింపు ఇవ్వాలి**

**-గ్రామ వార్డ్ సచివాలయం దివ్యాంజన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ -రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామ, వార్డు సచివాలయ హేతుబద్ధీకరణ ప్రక్రియలో ప్రభుత్వం దివ్యాంగులకు న్యాయం చేయాలని సంబంధిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ, సచివాలయ ఉద్యోగులను మూడు విభాగాల ఉద్యోగులుగా విభజించడం జరిగిందని, అందులో టెక్నికల్ ఫంక్షరీస్, మల్టీపర్పస్ ఫంక్షనరీస్,యస్ప్రేస్ ఫంక్షనరీస్ గా ఉన్నారన్నారు. దివ్యాంగ ఉద్యోగులను మల్టీపర్పస్ ఫంక్షనరీస్ గా పేర్కొనడం వల్ల దివ్యాంగ ఉద్యోగులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడమే కాకుండా వాళ్ళు చేసే విధులలో నాణ్యత లోపించడంతో పాటు ప్రజా ప్రయోజనాల రీత్యా ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దివ్యాంగ ఉద్యోగులకు సర్వేల నుండి తక్షణమే మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగ ఉద్యోగులు ఏకకాలంలో వివిధ రకాల విధులను నిర్వర్తించడంలో అంగవైకల్యం దృష్ట్యా చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవడంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం కూడా కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 40% పైన వైకల్యం ఉన్న దివ్యాంగ ఉద్యోగులు హేతుబద్ధీకరణలో మిగులు ఉద్యోగులుగా చూపించి వారి మాతృ శాఖకు బదిలీ చేయాలన్నారు. దివ్యాంగ ఉద్యోగుల చదువు, అంగవైకల్యాన్ని తగ్గట్టు వాళ్ళు చేసుకోగే పోస్ట్ ను కేటాయించి దివ్యాంగ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయంలోనే పనిచేసుకునే విధంగా ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేయాలన్నారు. మాతృ శాఖలలో ఖాళీలు లేని పక్షాన దివ్యాంగ ఉద్యోగులకు ఒక ఆప్షన్ ఇచ్చి ఖాళీగా ఉండే ఇతర శాఖలలో సర్దుబాటు చేయాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా దివ్యాంగ ఉద్యోగులు అనేక ఇబ్బందులతో మానసిక ఒత్తిడితో విధులను నిర్వహిస్తున్నారని, అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల పట్ల ఎంతో సానుకూలంతో ఎన్నో విధాలుగా దివ్యాంగులను ఆదుకుంటూ దివ్యాంగుల పెన్షన్లు కూడా రెట్టింపు చేశారన్నారుకాగా దివ్యాంగ ఉద్యోగులకు సీనియార్టీ లిస్టులో దివ్యాంగ ఉద్యోగుల కోటాను పారదర్శకంగా అమలు చేయాలని, దివ్యాంగ ఉద్యోగులకు 2016 దివ్యాంగులు చట్టం అనుసరించి ప్రమోషన్లలో 4% రిజర్వేషన్ అమలుపరిచి సీనియార్టీ ప్రాతిపదికన దివ్యాంగ ఉద్యోగులకు తక్షణమే ప్రమోషన్లు కల్పించాలని కోరారు. దివ్యాంగ ఉద్యోగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, దివ్యాంగ ఉద్యోగుల మీద భౌతిక , సామాజిక దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని, సమాజంలో దివ్యాంగ, దివ్యాంగ ఉద్యోగుల మీద వివక్షతకు తావు లేకుండా సమాజంలో అందరూ సమానమని నినాదం తో దివ్యాంగ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని, ఆత్మ అభిమానాన్ని పెంపొందించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ఉన్నత స్థాయి అధికారులపై ఉంటుందన్నారు. అలాగే దివ్యాంగ ఉద్యోగుల చట్టాల మీద అవగాహన కలిగి ఉండి , ప్రభుత్వం నియమ నిబంధనలకు లోబడి దివ్యాంగ ఉద్యోగుల హక్కులను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామ, వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో, ఫీల్డ్ విధుల్లో పడుతున్నటువంటి ఇబ్బందులను గుర్తించి అసెంబ్లీ లో గ్రామ, వార్డ్ సచివాలయ దివ్యాంగ ఉద్యోగులకు ఫీల్డ్ విదుదల నుండి మినహాయింపు ఇవ్వాలని మాట్లాడి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినటువంటి పులివెందుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దివ్యాంగ ఉద్యోగుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ, సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి గణేష్ వర్మ తెలిపారు.

## అంతరాయం లేకుండా ఫైబర్ నెట్ ప్రసారాలు సాగించాలి

### -కేబుల్ ఆపరేటర్ల సంఘం ప్రతినిధులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఏపీ ఫైబర్ నెట్ ప్రసారాలలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక కేబుల్ ఆపరేటర్ల సంఘం ప్రతినిధులు కోరారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో కేబుల్ ఆపరేటర్ల ప్రతినిధుల సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడారు. ప్రతిరోజూ గంటల కొద్దీ సిగ్నల్స్ ఆగి పోతుండడంతో వినియోగదారులు మా తప్పు లేకున్నా మమ్మల్ని వివిధ రకాలుగా నిందిస్తున్నారని వాపోయారు.ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ తక్కువ ధరకు అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ప్రసారాల్లో జరిగే అంతరాయాలు తూట్లు పొడుస్తున్నాయని పేర్కొన్నారు. గత 2020 వరకు నడుస్తున్న విధంగా విద్యుత్ శాఖ ఓపిజిడబ్ల్యు ద్వారా ప్రసారాలు తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుని నిరంతరాయ సేవలు అందించాలని కోరారు. చెడి పోయిన ఏపీ ఫైబర్ నెట్ బాక్సులు రిపేరు చేయడానికి ప్రతి జిల్లా కేంద్రం లో సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, 2016 లో ఏపీ ఫైబర్ నెట్ ప్రారంభం చేసినపుడు బాక్సులను ఈఎంఐ విధానంలో ఇచ్చారని, అయితే 2019 లో దానిని రెంటల్ సిస్టం కు మార్చారని పేర్కొన్నారు. తిరిగి ఈఎంఐ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. చెడిపోయిన బాక్సులు, రీఛార్జ్ చేసుకొని బాక్సులకు ప్రతినెలా రూ.59 ఛార్జ్ చేస్తున్న దాన్ని తీసివేసి అదనపు భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ సమావేశంలో హెచ్.సి.ఏ., ఏపీ ఫైబర్ నెట్ అధ్యక్షులు టిఎన్ వెంకటేశులు, ప్రతినిధులు ఖలీల్ ,శంకర్ లాల్, గోపాల్, అశోక్, మోహన్, టెక్నీషియన్ శివ, మోతుకపపల్లి శంకరప్ప, మహేష్ , ఇర్ఫాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కొండా శింగరాయ స్వామి ఆరాధన ఉత్సవాలు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




కడప జిల్లా, బ్రహ్మంగారి మఠం నుండి మిట్టామానుపల్లె మార్గ మధ్యములో నెలకొని వున్న త్రికాల వేది, మహా మహిమోన్నత యోగులైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కొండా శింగరాయస్వామి వారి ఆరాధనోత్సవములు ప్రతి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి పర్వదినమున ఉత్సవములు భక్తజనుల సహకారములతో వైభవముగా జరుగుచుండును.అటులనే ఈ స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర ఫాల్గుణ మాస శుద్ధ పౌర్ణమి సరియగు తేది 14-03-2025శుక్రవారము ఆరాధనోత్సవ శుభదినమున శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కొండా శింగరాయస్వామి వారి సన్నిధిలో నిర్వహించు విశేష అభిషేకము, ప్రత్యేక పూజలు, అన్నదానము, గ్రామోత్సవము మొదలగు కార్యక్రమములలో భక్తాదులందరు. పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ స్వాములవారి కృపాకటాక్ష వీక్షణములు పొంది తరించగలరని ఈఓబివీనరసయ్య తెలిపారు. శుక్రవారము ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి పర్వదినము ఉదయం గం॥ 6,00 ల నుండివేదస్వస్తి, గణపతి పూజ, పుణ్యాహవచనము తదుపరి ఉదయం భజన కార్యక్రమం పంచామృత అభిషేకములు, అష్టోత్తర శతనామార్చనలు, మధ్యాహ్నం 12.00 గంల నుండి మహాని వేదన సమర్పణ, దివ్య మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగము వ్యాహ్నం 12.30 ని॥ల నుండి అన్నదానం జరుగునునని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వేకరించ గలరని కార్యనిర్వాహణాధికారి బి. వీ. నరసయ్య తెలిపారు.

### డాక్టర్ ఎస్.వి. ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## పదవ తరగతి విద్యార్ధులకు పరీక్ష సామాగ్రి వితరణ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



డాక్టర్ ఎస్.వి. ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నరసాపురం జడ్పీ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్షలకు కావలసిన సామాగ్రిని డాక్టర్ ఎస్.వి. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పరీక్షా సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా ప్రశ్నాపత్రంను ఒకటికి రెండుసార్లు చదివి వచ్చిన జవాబులను రాసిన తర్వాత తదుపరి జవాబులను రాసుకోవాలని అలాగే వేసవికాలంలో పరీక్షా సమయంలో మజ్జిగ వాటర్ ఎక్కువగా తీసుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. కొండి శెట్టి పాఠశాల అధ్యాపకులు కుమార స్వామి, సుబ్బారెడ్డి, ఏ.వి. రమణ, గురయ్య, బాలరాజు, టీచర్ ప్రసాద్, ట్రస్టు సభ్యులు బండి వెంకటసుబ్బయ్య, శ్రీధర్, సురే ప్రసాద్, సతీష్ ధర్మేంద్ర, నాని, పాల్గొన్నారు.

## యువత పోరు విజయవంతం: వైఎస్ఆర్సిపి నాయకులు

ప్రజాభూమి పులివెందుల



బుధవారం కడపలో జరిగిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పులివెందుల నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులకు, కార్యక ర్తలకు, యూత్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పోరుతో ప్రభుత్వాన్ని ఫీజు రీయింబ ర్స్మెంట్, నిరుద్యోగ భృతి పలు అంశాలపై ప్రభుత్వా న్ని ప్రశ్నిస్తూ జరిగిన యువత పోరు కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. కూటమి ప్రభుత్వం అపద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కింది అన్నారు. 9 నెలలైనా ఇచ్చిన హామీలు నెరవేర్చ కపోవడంతో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం కావడంతో రాష్ట్రవ్యా ప్తంగా ప్రజలు వైఎస్ఆర్సిపి నిర్వహించిన యువత పోరు కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని కుల దోచేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాభూమి ఒంటిమిట్ట:




ఒంటిమిట్ట టౌన్ పరిధిలోని దళితవాడలో లో గురువారం మేకపాటి నందకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో రమాదేవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బృందం సమక్షంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది హరిజనవాడలోని ప్రజలకు బిపి షుగర్ మోకాళ్ళ నొప్పులు కంటి సమస్యలు వివిధ రకాలైన విష జ్వరాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమైనది మరియు గ్యాస్ ట్రబుల్ బీపీ షుగర్ జ్వరము మలేరియా టైఫాయిడ్ ఆరోగ్య సమస్యలకు మందులు ఇవ్వడం కూడా జరిగినది.

## రమణయ్యను పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి


ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో నివాస ముంటున్న ఎనుముల రమ ణయ్య మెయిన్ రోడ్ లో బైక్ లో వస్తున్న రమణయ్య కు యాక్సిడెంట్ జరిగి రమణయ్యకు కాలు విరగడంతో కడప ఆసుపత్రిలో చికిత్స చేయించు కుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుం టున్న రమణయ్యను గురువారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, లు ఆయన నివాసానికి వెళ్లి రమణయ్య ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయ కులు పద్మనాభ రెడ్డి, కొంగనపల్లి రవి, కుప్పాల శ్రీరాములు, బత్తెన శేఖర్, రత్నమయ్య, శివ, పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు: అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్ర నామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీ రామసుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలిద్దాం...ప్రాణాలు కాపాడుకుందాం: ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కేసులు నమోదు

### ప్లాస్టిక్ వాడకంతో 2037 సంవత్సరానికి ప్రతి ఒక ఇంట్లో ఒక క్యాన్సర్ రోగి

### మున్సిపల్ చైర్మన్ డా.వల్లెపు వరప్రసాద్


ప్రజాభూమి, పులివెందుల




ప్లాస్టిక్ వాడకంతో 2037 సంవత్సరానికి ప్రతి ఒక ఇంట్లో ఒక క్యాన్సర్ రోగి ఉంటారని ఒక అధ్యయ నం ప్రకారం తేలిందని మున్సిపల్ చైర్మన్ డా. వల్లెపు వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాముడు లు పేర్కొన్నారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని హెూల్ సేల్,రిటైల్ కిరాణా దుకాణ యజమానులతో ప్రభుత్వ నిషేదిత ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడటం నిషేధం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించండి భావితరాల భవిష్యత్తును కాపాడాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణంతో పాటు జీవరాసులు మనిషికి అనేక రకాలుగా నష్టం కలుగుతుందన్నా రు. ముఖ్యంగా ప్లాస్టిక్ వలన భూమి నీరు,గాలి కలుషితమైతా యన్నారు. ప్లాస్టిక్ నుండి వెలువడే రసాయ నాలు మానవుల ఆరోగ్యానికి హానికరంగా ఉంటాయన్నారు. కావున దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లను విక్రయించరాదని అలాగే ప్లాస్టిక్ కవర్లను వాడరాదని వారు కోరారు. దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తామని ప్లాస్టిక్ కవర్లు తనిఖీలలో బయట పడితే భారీ జరిమానాలతో పాటు కేసులు నమో దు చేయించి కోర్టు ముందు హాజరు పరుస్తామని హెచ్చరించారు. ఎటువంటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. అలాగే పట్టణంలోని హెూటళ్ల యజమానులను కూడా హెచ్చరించామని హెూటల్ యజమానులు ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాలు వేసిన, అలాగే ఇడ్లీ తయారీలో బట్టల బదులు ప్లాస్టిక్ కవర్లు వాడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పులివెందులను ప్లాస్టిక్ రహిత పులివెందుల తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## నేడు లక్ష్మీనరసింహస్వామి తిరుణాల మహొత్సవం: టిడిపిమండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి.

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామం ఓబులేసు కొనలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరణాల మహొత్సవం 14వ తేదీ శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఆయన సతీమణి లక్ష్మమ్మ లు తెలియజేశారు శుక్రవారం ఉదయం స్వామివారికి అభిషేకం హెూమము పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణ మహొత్సవం తొమ్మిది గంటలకు సినీ ఆర్కెస్ట్రా వారిచే పాటకచేరి ఉంటుందన్నారు ప్రతి ఒక్కరు లక్ష్మీనరసింహస్వామి దర్శించుకొని స్వామివారి కరుణ కటాక్షం పొందాలన్నారు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు మధ్యాహ్నం మూడు గంటలకు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తిజగన్మోహన్ రాజు చేతుల మీదుగా ఎద్దులతో బండలాగుడుపోటీలు ప్రారంభిస్తారుసీనియర్ కేటగిరి వృషభ రాజులచే ఎద్ల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 70,000,వేలు అలాగే రెండో బహుమతి 50,000, వేలు మూడో బహుమతి 30,000. ఇవ్వడం జరుగుతుందన్నారు రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణ మహొత్సవం టుందన్నారు ప్రతి ఒక్కరు లక్ష్మీనరసింహస్వామి దర్శించుకొని స్వామివారి కరుణ కటాక్షం పొందాలన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే తల్లితండ్రులకు సంతోషం

### బద్వేల్ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

### పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బద్వేల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బద్వేల్ నియోజకవర్గం మాజీ యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి సహకారంతో పలువురు విద్యార్థులకు బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి చేతులమీదుగా ఎగ్జామ్స్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి, గాజులపల్లె జయ సుబ్బారెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, గోనుగుంట్ల సుబ్బారెడ్డి, జమ్మన శేఖర్ రెడ్డి ప్రతాపు రెడ్డి,వంకెల రామ సుబ్బారెడ్డి,మండల కోఆప్షన్ నెంబర్ అల్లా, సుఖేష్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## ఎల్.హెచ్.ఎం.ఎస్ సేవలు వినియోగించికుని చోరీల నివారణకు సహకరించాలి - డిఎస్పీ భావన

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు ఎల్.హెచ్.ఎం.ఎస్ సేవలు వినియోగించికుని చోరీల నివారణకు సహకరించాలని డిఎస్పీ పూతి భావన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రొద్దుటూరు పట్టణం మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో తాళాలు వేసి వున్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని నేరస్తులు చోరీలకు పాల్పడుతున్నారని, కావున దొంగతనాలు నివారించుటలో ప్రజలు తమ సూచనలు పాటించిసహకరించాలని కోరారు. ప్రజలు ఇళ్ళు వదిలి వేరే పూర్లకు పోయేటపుడు సాధ్యమైనంతవరకు నగదు, బంగారు, వెండి ఆభరణాలు ఇండ్లలో పెట్టకుండా బ్యాంకు లాకర్లలో పెట్టి వెళ్ళాలని, ఏదైనా ఆత్మవసరమై వెళ్ళవలసి వస్తే మీ సంబంధిత పోలీస్ స్టేషన్ లో కానీ ప్రొద్దుటూర్ కమాండ్ కంట్రోల్ 9121100702 కు ఫోన్ చేసి ఎల్.హెచ్.ఎం.ఎసి. కెమెరాలు ఏర్పాటు చేయాలని సమాచారం అందిస్తే వారి ఇంటికి, వారి ప్రయాణం పూర్తయి తిరిగి వచ్చేంత వరకు కెమెరాలు బిగించి రక్షణ కల్పించబడుతుందని వివరించారు. ఎంత అత్యవసర స్థితిలో వున్నప్పటికీ ఎల్.హెచ్.ఎం. ఎస్కొరకు రిక్వెస్ట్ పెట్టడం మరవరాదని సూచించారు. అదే విధంగా ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడితే వెంటనే 100 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్ మెంట్లలో వుంటున్న వారు, కమ్యూనిటీ ఎంట్రన్స్ గేట్లలో మరియు ఇంటి ముందర ఖచ్చితంగా సి.సి కెమెరాలు అమర్చుకోవాలని, తప్పని సరిగా చురుకైన సెక్యూరిటీ గార్డును నియమించుకోవాలని వివరించారు. గేటెడ్ కమ్యూనిటీ ల లో గేటు వద్ద ఒక రిజిస్టరు పెట్టి, లోపల నివాసం వుంటున్న వారు తప్ప, బయటి నుండి ఎవరు వచ్చినా, వారి వివరాలు, ఫోన్ నంబర్ నమోదు చేసి కమ్యూనిటీలోకి వెళ్లాలని, ఏదైనా అనుమానాస్పదం అనిపిస్తే వెంటనే పోలీసులకు తెలపాలన్నారు అపరిచిత వ్యక్తులను ఇండ్లలోకి అనుమతించరాదన్నారు. అంగళ్లకు, వ్యాపార సముదాయాలకు, ఇండ్లకు సి.సి కెమెరాలు అమర్చుకోవాలని, ఇంట్లో విలువైన వస్తువులు వున్నపుడు ఇంట్లో ఎవరో ఒకరు ఖచ్చితంగా వుండాలని, ఇంట్లో ఎవరూ లేకుండా ఏదైనా చిన్నపాటి పని పై బయటికి పోవలసి వస్తే ఇంట్లో బీరువాలకు, ఇంటి వాకిళ్ళకు తాళాలు వేసి ఇరుగురు పొరుగు వారికి చెప్పి వెళ్లాలని, పెద్దలు ఎవరూ తోడు లేకుండా చిన్న పిల్లలకు విలువైన ఆభరణాలు వేసి బయటకు పంపరాదని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో పోలీసు గస్తీ ముమ్మరము చేశామని, జరిగిన ఒకటి, 2 దొంగతనముల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నేరస్తులను పట్టుకొని చోరీ కాబడిన ఆస్తి రికవరీ చేయుటకు అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆస్తుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని దొంగతనముల నివారణకు తమ వంతు సహకారము అందించగలరని కోరారు.

## మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని రాయలసీమ శక్తి ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీదేవి తెలిపారు. రాయలసీమ మహిళా శక్తి ఆధ్వర్యంలో వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం సందర్భంగా విద్యార్థి సదస్సునిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె అధ్యక్షత వహించారు. మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాయలసీమ విద్యార్థి శక్తి కార్యదర్శి హరిత మాట్లాడుతూ స్త్రీలు పురుషులు సమానమని అందుకు కుటుంబం నుండి మొదలు కావాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా పోరాట దినం అంటే మహిళలు తమ హక్కులను సాధించుకున్న రోజు అని అన్నారు యూరోప్ దేశాలలో మహిళలు రోజుకు 16 నుండి 18 గంటలు పనిచేసేవారని అన్నారు ఈ శ్రమ నుండి విముక్తి కావాలని ఒక సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో క్లారా జెట్ కిన్ నాయకత్వంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా నిర్ణయించడం జరిగిందని వివరించారు. కావున మహిళలు ఆ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. అన్ని విభజన స్త్రీలు పురుషులు సమంగా చేయాలన్నారు. రచయిత మహబూబ్ మాట్లాడుతూ స్త్రీలు హక్కులు కావాలంటే పోరాడి సాధించుకోవాలని అన్నారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు నాగేంద్ర మాట్లాడుతూ శ్రామిక మహిళలను వారి హక్కులను కాపాడడం ప్రభుత్వాలు ఎప్పుడో మరిచాయని అన్నారు. కొత్తపల్లి ఎల్లయ్య , పీకే ఎస్ శీను పాటలు పాడారు. ఈ సమావేశంలో విద్యార్థులు కళాశాల ఉపాధ్యాయులు మొదలగువారు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం పురస్కరించుకొని రంజాన్ తొఫా పంపిణీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:




ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో గురువారం30 మంది దివ్యాంగుల కుటుంబాలకు ముఖ్య అతిథిగా త్రీటౌన్ ఎస్సై యోగేంద్ర చేతుల మీదుగా రంజాన్ తోఫాను మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద హిందువులు ముస్లిం ఏ ఒక్కరు డబ్బు లేని కారణంగా ఈ వేడుకకు దూరం కాకూడదని గొప్ప మనసుతో ఆలోచించి దివ్యంగుల కుటుంబాలకు చేయూత 30 మంది కుటుంబాలకు త్రీటౌన్ ఎస్సై యోగేంద్ర చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని, ఇవి వారికి ఎంతో ఉపయోగపడతాయని, ఇటువంటి ప్రతి ఒక్కరూ చేపట్టాలని, రంజాన్ మాసం పండుగ బాగా జరుపుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షామీర్ హుస్సేన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్తాఫ్ ఆసిఫ్ ఖాదర్ ఎద్దు సుబ్బరాయుడు జ్యోతి వెంకటలక్ష్మి గురు ప్రసాద్ వెంకటసుబ్బయ్య భద్రుడు కేశవలక్ష్మి దివ్యాంగులు పాల్గొన్నారు.

## దుస్తుల పంపిణీ:

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో పోరుమామిళ్ల మండలంలో నిలా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపురం నందు చదువుతున్న బాల బాలికలు 253 మందికి సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్. గీతా దంపతులు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చిన్న బహుమానంగా ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినిలు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాభూమి


## అన్నా క్యాంటీన్ సందర్శించిన భారతీయ జనతా పార్టీ బృందం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కూటమిని ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లను తర్లపాడు రోడ్‌లో గల అన్న క్యాంటీన్ ను ఈరోజు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదర్తి. ఆంజనేయులువారి బృందంతో కలిసి సందర్శించి అక్కడ.ప్రజలకు. అందిస్తున్నటు వంటి భోజనం పరిశీలించారు పాదర్తి ఆంజనేయులు.అన్న క్యాంటీన్లో భోజనంచేస్తూ. అక్కడఉన్నటువంటి సిబ్బందిని అడిగి అక్కడ ఉన్న అవసరాలను అడిగితెలుసు కోవడం జరిగింది వాటిలో ప్రజలు తినటానికి భోజనం టేబుల్స్, చిన్నపిల్లల టేబుల్స్ మరియు ఇన్వర్టర్, మంచినీటి కొరకు పది వాటర్ బబుల్స్ అవసరమని తెలుసుకోవడం జరిగింది వీటన్నిటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే ఏర్పాటు చేస్తామని బిజెపి పాదర్తి ఆంజనేయులు తెలిపారు అలాగే ప్రతిరోజు ఉదయం టిఫిన్ 350 మంది మధ్యాహ్నా భోజనం 550 మంది సాయంత్రం 350 మందివరకు టోకెన్లు వస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల లక్ష్మిఅసెంబ్లీ ఇంచార్జ్ పివి కృష్ణారావు,శివప్రసాద్, జి.సతీష్, ఎం. రామకృష్ణ,కే. వెంకట్, సుబ్బారావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని సందర్శించిన డియల్డిఓ కళ్లి శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామ సచివాలయాన్ని డియల్ డి ఓ కళ్లి శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు సచివాలయం లో ఉన్న ఏయన్ యం ఆశ వర్కర్స్ ని టీకాలు వేస్తున్నారా ఎంతమందికి వేశారు అని అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామం లో సచివాలయ సిబ్బంది చేపడుతున్న పి 4 సర్వే, యం ఎస్ యం ఈ, వర్క్ ఫ్రమ్ హెూమ్, డెత్ సిటిజన్ సర్వే చేస్తున్న సిబ్బంది వద్దకు డియల్ డి ఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీ ఓ చక్రపాణి ప్రసాద్, ఇంచార్జీ ఈపిఓఆర్డీ సుభాకర్ సచివాలయ సిబ్బంది చేపడుతున్న సర్వేని దగ్గర ఉండి పర్యవేక్షించారు పి 4,యంఎస్ యం ఈ సర్వే రిపోర్ట్ ఈరోజు లోపు పూర్తి చేయాలనీ సిబ్బందికి తెలిపారు జిల్లా లో తర్లుపాడు సర్వే లాస్ట్ లో ఉందని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు సర్వే చేపడుతుందని ఈరోజు చివరి రోజు అని ఎట్టి పరిస్థితులలో పూర్తి చేయాలనీ తెలిపారు తర్లుపాడు సచివాలయం సిబ్బంది కొరత ఉందని వెల్ఫేర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, మహిళ కానిస్టేబుల్, డిజిటల్ అసిస్టెంట్ 4 రు మాత్రమే సర్వే చేయాలంటే పెద్ద పంచాయితీ జనాభా పరంగా కూడా పెద్దది అవడం తో కొరత సిబ్బంది తో సర్వే చేయటం భారంగా ఉందని అధికారి దృష్టికి తీసుకెళ్లారు డి యల్ డిఓ స్పందించి పక్క సచివాలయం లోఉన్న సిబ్బంది నలుగురిని కేటాయించాలని ఎంపీడీఓ కి తెలిపారు ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రమణారెడ్డి,సుధీర్, దుర్గాభవాని,మాధవి పాల్గొన్నారు

## యువ రచయితలుగా మారిన కమల హై స్కూల్ విద్యార్థులు

### ముఖ్యఅతిథిగా హాజరై న సబ్ కలెక్టర్ వెంకట త్రీనాగ్







ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం. కమలా హైస్కూలు (సి.బి.ఎస్.ఇ)నందు 8వ తరగతి విద్యార్థులు వివిధ అంశాల మీద 35 పుస్తకాలు రచించడం జరిగింది. గురు వారం వారి యొక్క ప్రతిభను గుర్తించి "పుస్తక ఆవిష్కరణ కార్యమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన గావించి తదనంతరం విద్యార్థుల నుద్దేశించి మా ట్లాడుతూ పుస్తకాలు రచించడం అనేది అంత సులువైన విషయం కాదని, కమలా హైస్కూలు విద్యార్థులు పుస్త కాలు రచించడం చూసి ఆశ్యర్యం వ్యక్తం చేసారు.. విద్యార్థుల యొక్క ప్రతిభను ప్రసంసిస్తూ, ఈ పుస్తకాలు రంచిచండంలో సహకరించినవారి ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని అభినందించారు. సి.బి.ఎస్.ఇ పాఠశాలలో మాత్రమే ఇటువంటి పాఠ్య ప్రాణాళిక మరియు విద్యా ప్రమాణాలు ఉంటాయి అని వెల్లడించారు. విద్యార్థులు రచించిన ఈ పుస్తకాలు అమెజాన్ లో కొను గోలు చేయుటకు సౌలభ్యం కలదని పాఠశాల ప్రిన్సపల్ డా స్వరూప్ రంజన్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ పి. పవన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ .పి. సింధుజ పాల్గొని విద్దార్థులను అభినందించారు.

## కర్ణ నరసింహారెడ్డి నిపరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం టౌన్ 30వ బ్లాక్ నందు కర్ణ నరసింహారెడ్డి శాస్త్ర చికిత్సచేయించుకుని వారిస్వగృహం లో విశ్రాంతి తీసుకుంటాడగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి. శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమనవ్యయకర్త అన్నారాంబాబు నరసింహారెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించి డాక్టర్ లు తెలిపిన సూచనలు తీసుకోవాలని కోరడం జరిగింది.

## ఎమ్మెల్సీ స్థానాలు కేటాయింపు పట్ల హర్షం

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వెంకట కృష్ణయ్య యాదవ్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోని మూడు శాసనమండలి స్థానాలకు సంబంధించి రెండు స్థానాలను బీసీ సామాజిక వర్గాలకు కేటాయించడం పట్ల బీసీ సామాజిక వర్గాలు హర్షించదగ్గ విషయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వెంకట కృష్ణయ్య యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుండి బీసీలు వెన్ను దన్నుగా ఉంటున్న విషయం తెలిసిందేనని, తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని చెప్పడమే కాకుండా ప్రాధాన్యతను ఆచరణలో చూపించడం సంతోషించదగ్గ పరిణామం అని వివరించారు. ఇదే క్రమంలో భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో, ప్రస్తుత నామినేటెడ్ పదవులలో బీసీలకు 34 శాతం ప్రాధాన్యతను కల్పించాలని బీసీల అభివృద్ధిని కాంక్షించే తెలుగుదేశం పార్టీని బీసీలు ఎన్నటికీ విస్మరించరని. బీసీ సామాజిక వర్గాలకు చెందిన బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడుకు అదేవిధంగా ఎస్సీ మహిళా నాయకురాలు కావలి గ్రీష్మ కు శాసనమండలి సభ్యులుగా ప్రాధాన్యత కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## జ్యోతిక్షేత్రంలో కూలగొట్టిన భవనాలను తిరిగి పునఃనిర్మాణం చేస్తామని డ్రామాలు ఆడుతున్నారు

### కడప ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కడపజిల్లా శ్రీ అవదూత కాశినాయన మండలంలోని జ్యోతిక్షేత్రంను గురువారం కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సందర్శించారు. జ్యోతిక్షేత్రంలో మహిళల మరుగు దొడ్లు, అన్నదాన సత్రాలు, భవనాలు, గోశాలను పరిశీలించారు. అనంతరం కాశినాయనకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జ్యోతిక్షేత్రంలో జరిగిన పరిణామాలు చాలా బాధాకరమన్నారు. దీని కారణంగా ఎంతో మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. తెలుగుదేశం పెద్దలు భవనాలు కూలగొట్టిన విషయం మాకుతెలియదని క్షమాపణ చెబుతున్నామని, సొంత నిధులను ఇచ్చి తిరిగిపునఃనర్మాణం చేస్తామని భక్తులను డైవర్ట్ చేసేందుకు కల్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా ఎలా తిరిగి కడతారన్నారు. మీరు కట్టే వాటికి అనుమతులు ఉంటాయా ? మేము కట్టే వాటికి ఉండవా ? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. మేము చెడ్డోళ్లమా అని ప్రశ్నించారు. జ్యోతిక్షేత్రంలో భక్తులు ఇచ్చిన కానుకలతో ఇన్ని నిర్మాణాలు జరిగాయని ప్రభుత్వ పరంగా ఎక్కడ ఒక్క రూపాయి ఖర్చు చేయలేద న్నారు.ఎక్కడ లేని నిబంధనలు, ఆంక్షలు ఒక్క కాశినాయన ఆశ్ర మానికేనా వర్తించేది. కాశినాయన ఆశ్రమం అభివృద్ధి చెంది బాగుపడ వద్దని,భక్తుల మనోభావాలు దెబ్బ తీయాలనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రభు త్వం కంకణం కట్టుకున్నారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం మీ భాగస్వా మ్యంతో ఉంది.కాశినాయన ఆశ్ర మానికి 12.97 హెక్టార్లలో పారెస్ట క్లియరెన్స్ చేయించండి అని డిమాండ్ చేశారు.మీరు అను మతి తెచ్చి అభివృద్ధి చేస్తామంటే మీవెంట మేము నడుస్తామన్నారు. తీసుకు రాకుంటే మీకుచిత్తశుద్ధిలేదనిచెప్పుకోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం డిల్లీ లో పార్లమెంట్ సమావేశాలు జరుతున్నాయని వెళ్లి అనుమతి తీసుకు రావాలన్నారు. జ్యోతిక్షేత్రం అభివృద్ధిచెందవద్దని బస్సులు కూడా ఆపిన ఘనత మీదే అన్నారు.జ్యోతిక్షేత్రం కు 12.98 హెక్టార్ల లో భూమిని ఇవ్వమని, అందుకుమీరు కావాలన్న ఇస్తామని, జగనన్న కేంద్ర ప్రభుత్వంకు రాసిన లేఖను చూపారు. అయిత కూటమిప్రభుత్వం వచ్చాక జగనన్న రాసిన లేఖను రద్దు చేసి భవనాలు కూల్చి వేయమని ప్రభుత్వ అధికారి అయిన జిల్లా కలెక్టర్ ఇచ్చిన అధికారిక ఉత్తర్వు లు కాపీని చూపారు. కల్లబొల్లి మాటలు చెప్పొద్దు చేతలతో చూపాలని డిమాండ్ చేశారు.

## మాజీ సైనికుల సంక్షేమం కోసం మార్చి 16న ర్యాలీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

ఈ నెల 16వ తేదీ ఆదివారం కడప పరిషత్ సమావేశ మందిరంలో మాజీ సైనికుల సంక్షేమ ర్యాలీ నిర్వహించబడుతుందని డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 16 వ తేదీ ఉదయం ప్రొద్దుటూరు పాత బస్ స్టాండ్ లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఒక బస్సు ప్రొద్దుటూరు పాత బస్టాండ్ నుండి బయలుదేరి యర్రగుంట్ల మీదుగా కడప కి చేరుకుంటుందని, రెండవ బస్సు ప్రొద్దుటూరు పాత బస్టాండ్ వద్ద నుండి బయలుదేరి మైదుకూరు మీదుగా కడప కి చేరుతుందని, మూడవ బస్ జమ్మలమడుగు నుండి బయలుదేరి ముద్దనూరు మీదుగా కడప చేరుకుంటుందని వివరించారు. ర్యాలీ లో టిఫెన్, కాఫీ, స్నాక్స్ మరియు భోజనవసతి ఏర్పాట్లు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీ తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ సబ్ ఏరియా ఆధ్వర్యంలో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం మరియు ఓఐసీ ఈసిహెచ్ఎస్ కడప సమన్వయంతో నిర్వహించబడు తుందని తెలిపారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పెన్షన్, వైద్య సేవలు, ఉద్యోగ అవకాశాలు, భూ సమస్యలు మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించడమని వివరించారు. ఈ ర్యాలీ లో ఉన్నత సైనిక అధికారులు, జిల్లా యంత్రాంగం, రికార్డు కార్యాలయాల ప్రతినిధులు, పోలీసు అధికారులు, ఈసిహెచ్ఎస్, సీఎస్డీ, బ్యాంక్, పిసిడిఏ, స్పర్ష్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. మాజీ సైనికులు, వీర నారీమణులు మరియు వారి కుటుంబ సభ్యులు పిపిఓ, ఈసిహెచ్ఎస్ కార్డు, సర్వీస్ రికార్డు, సంబంధిత ఫిర్యాదుల పత్రాలు తీసుకొని రావాలని సూచించారు. మాజీ సైనికులు మరియు వీర నారీమణులు ఉద్యోగాలు భూ సమస్యలు వైద్య ప్రయోజనాలు పెన్షన్ సమస్యలు వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి సేవలకు గౌరవం తెలుపుతూ ఈ ర్యాలీలు ప్రత్యక్ష పరిష్కారం కోసం ఉత్తమ వేదిక అని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని ర్యాలీకి హాజరై సమస్యల పరిష్కారం పొందాలని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్య అతిథులుగా జీఓసి, తెలంగాణ %డ% ఆంధ్రా సబ్ ఏరియా, ఆంధ్ర ప్రదేశ్ సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్, కడప జిల్లా కలెక్టర్, కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, రికార్డు కార్యాలయాల అధికారులు, ఓఐసీ, ఈసిహెచ్ఎస్ పాలీక్లినిక్, క్యాంటీన్ మేనేజర్, పిసిడిఏ అలహాబాద్ %డ% స్పర్ష్ సెల్ అధికారులు విచ్చేస్తారని తెలిపారు. కావున ఈ ర్యాలీలో మాజీ సైనికులు, వీర నారీమణులు మరియు వారి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎస్ఎస్ఆర్ఎన్ సి లో ఘనంగా ఫ్రెషర్స్ డే 2కె25

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




స్థానికశ్రీ సాయి రాజేశ్వరి నర్సింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మెడికల్ సూపరింటెండెంట్ అఫ్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ డాక్టర్ ఆనంద్ బాబు మరియు గౌరవ అతిధులుగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్ రెడ్డి, ఎస్సారైటీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి హాజరయ్యారని ప్రిన్సిపాల్ రామాంజనమ్మ తెలిపారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగతము పలుకుతూ కలశాల వాతావరణాన్ని పరిచయం చేశారు. ముఖ్య అతిధి డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ నేటి నుండి జీవితములో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించపోతున్నారని నర్సింగ్ అనేది సమాజములో ఒక ప్రత్యేక పాత్రతో కూడినదని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ జాతి కులము మతము తేడా లేకుండా గౌరవించేది ఒక్క వైద్యసేవ రంగములోనే వారికని అన్నారు. వీరకల్యాణ్ రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్ కోర్సును పూర్తి చేసుకుని కేవలము ధనార్జనకు కాకుండా సమాజ సేవకు మీ వంతు కృషి చేయాలనీ అన్నారు. అనంతరం ఎస్సారైటీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ సీనియర్లకు గౌరవము ఇచ్చి సోదర భావము కలిగి నాలుగు సంవత్సరాల కోర్సు ను విజయవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. తర్వాత సీనియర్లు జూనియర్లకు కోర్సు కు సంబందించిన సందేహాలను వారి అభిప్రాయాలను ఒకరికి ఒకరు పాలుపంచుకున్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు పాటలు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమము లో నర్సింగ్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలనందుభారత్ స్కాట్స్ విభాగం ప్రారంభం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియాలో బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం, నందు..ఈరోజు " భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్" లో భాగంగా పాఠశాల స్కాట్స్ ట్రూప్ అయినాచంద్రయాన్.స్కౌట్ట్పున్దువిద్యార్థులనుదీక్షా ప్రమాణం" చేసి "ప్రవేశ్ ఆహ్వానం పలికారుపాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.విద్యార్థుల తలపై " బెరెట్ క్యాప్ మరియు మెడలో "స్కార్ఫ్ ధరింప చేశారు. ఆ తర్వాత విద్యార్థులలో దేశభక్తి మరియుసేవాగుణంపెంపొందించుకొని దేశానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు స్కౌట్ మాస్టర్ సయ్యద్ సమీఉల్లా బాష విద్యార్థులకు స్కౌట్ యొక్క నియమాల గురించి స్కౌట్ యొక్క సర్టిఫికెట్ కోర్సుల గురించి విద్యాపరంగా ,ఉద్యోగ పరంగా ప్రయోజనాల గురించి వివరంగా తెలియపరిచారు విద్యార్థులు యూనిఫామ్ ధరించి స్కౌట్స్ ప్రతిజ్ఞ, స్కౌట్స్ గీతం, స్కౌట్స్ జెండా గీతం ,ఆలపించి తమ జాతీయ భావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు.ఉపాధ్యాయులు.సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు హెూళీ సంబరాలు

ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు హెూళీ సంబరాలు విద్యార్థినులు ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగులు చల్లుకుంటూ ఆనందంగా కలిసిపోయారు కళాశాల ప్రాంగణమంతా రకరకాల రంగులతో నిండిపోయింది విద్యార్థినులు నృత్య కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హెూళీ పండుగ సంబరా లు విద్యార్థుల్లో ఏకతా భావాన్ని పెంచుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.సి. బాలనారాయణ కళాశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష కిట్టు పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధి పరమావధిగా భావించే సంఘం రాష్ట్రోపాధ్యయ సంఘం అని యస్ టియు కాశి నాయన మండల అధ్యక్షులు యం.రవీంద్రబాబు అన్నారు.మండలంలోని జెడ్ పిహెచ్ కోడిగుడ్లపాడు, కెజిబివివరికుంట్ల పాఠశాలల యందు పదవ తరగతి విద్యార్థులకు అరవై మందికి పరీక్షా సామాగ్రిని సీనియర్ నాయకులు వాకా చంద్రశేఖర్, జ్యోతి, మహేష్ సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో ఇష్టంగా చదివి పదవీ తరగతి పరీక్షలో మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, మేర్సెమాలినీ, సిపి యస్కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం వి.వి.నారాయణ, యం.రామ క్రిష్ణారెడ్డి, యం.రాజగోపాల్, బి.వెంకట రామయ్య,జి.పీర్ బాషా,కె.పిచ్చయ్య, యస్.ప్రసాద్, జ్యోజిరావు, యం.జగదీష్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన శానంభట్ల మురళి రెడ్డి..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరిభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శానంభట్ల గ్రామస్తులు మురళి రెడ్డి బిజెపిలో చేరారు.అదేవిధంగా జిల్లా అధ్యక్షులు సామంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరిన డి.వి.రమణను బిజెపి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ చంద్రగిరిలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యువ నాయకులు పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశ రక్షణ కోసం ఏర్పడిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని వారు తెలిపారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రతి గడపకు చేరేలా కృషి చేయాలని వారు సూచించారు. అనంతరం మురళి రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. అనంతరం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మునిగంగి రెడ్డిని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం యాదవ్ ని, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట ముని ని మురళి రెడ్డి మరియు డి.వి.రమణ దుశాలవతోసన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రగిరి మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు దొరస్వామి, దీన దయాల్ నాయుడు, నవీన్ కుమార్ రెడ్డి, రూపేష్ కుమార్, హిందూ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677